WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జనవరి 13, 2024 | సంపుటి - 20 | సంచిక 125 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# పల్లెకు పయనం..

ఫాస్టాగ్‌లో నగదు చెల్లింపుతో టోల్‌ప్లాజాల వద్ద సాఫీగా రాకపోకలు

## సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలు

- బస్టాపులలో బారులు తీరిన ప్రయాణికులు
- కిక్కిరిసిన విజయవాడ జాతీయ రహదారి
- టోల్‌ప్లాజాల వద్ద భారీగా వాహనాలు

సంక్రాంతి సందర్భంగా జనం ఇప్పటికే తూళ్లకు తరలివెళ్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పలు బస్ ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. సొంతూళ్లకు వెళ్లేందుకు నగరవాసులు బస్టాపుల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. బస్సులతో సహా, ప్రైవేటు ట్రావెల్స్ సంక్రాంతి స్పెషల్ బస్సులకు ప్రయాణికులు పోటెత్తారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించటంతో పండగకు సొంతూళ్లకు వెళ్లేందుకు జనం క్యూ కట్టారు.




**హైదరాబాద్/విజయవాడ, జనవరి12(నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగకు ప్లలెలు సిద్ధమవుతున్నాయి. పట్టణాల్లో ఉంటున్న వారు తమ సొంతూరికి ఉత్సాహంగా పయనమవుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ` విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పలు కూడళ్లు వద్ద ట్రాఫిక్ నిలిచిపోతుంది. నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. పంతంగి వద్ద టోల్ ప్లాజా దాటేందుకు దాదాపు 10 నుంచి 15 నిమిషాలకు పైనే పడుతోంది. దీంతో ట్రాఫిక్ నియంత్రణకు జీఎమ్మార్ 30 మంది అదనపు సిబ్బందిని నియమించింది. వారు మండల పరిధిలోని దండు మైలారం, దండుమల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి క్రాసింగ్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు. అలాగే, కొర్లపహాడ్, మాడ్గుల పల్లి వద్ద వాహనాల రద్దీ నెలకొనగా.. అదనపు టోల్ బూత్స్ ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ కొంత మేర తగ్గింది. మొత్తం 18 టోల్ బూత్స్ ఉండగా విజయవాడ మార్గంలోనే 10 బూత్స్ తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రధాన టోల్ ఎa`లాజాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అటు, ప్రధాన బస్టాండ్లలోనూ రద్దీ నెలకొంది. ప్లాజా ఫామ్స్ కిటకిటలాడుతున్నాయి. **02**

## తగ్గిన కరోనా కేసులు

దేశంలో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 609 కేసులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 3వేల 368 యాక్టివ్ కేసులు ఉన్నాయి. **02**



## అయోధ్యలో వైభవంగా ఉత్సవాలు **04**

ఉత్సవాల్లో భాగం కావడం సుకృతం

ప్రధాని మోదీ భావోద్వేగం..

# మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు

- కిందినుంచి నరుక్కు వస్తున్న కాంగ్రెస్
- ప్రేక్షకపాత్రలో గులాబీ నేతలు

## బీఆర్ఎస్ నుంచి చేజారుతున్న మున్సిపాలిటీలు

**అధికారంలోకి వచ్చిన తరవాత కాంగ్రెస్ మెల్లగా నరుక్కుంటూ వస్తోంది. కిందినుంచి నరక్కుంటూ పెద్ద దెబ్బ వేసేలా చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇందుకు మున్సిపాలిటీల వ్యవహారమే నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో ఒక్కో మున్సిపాటిలీ బిఆర్ఎస్ నుంచి జారిపోతోంది. కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. ఈ పరిణామంలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి.** **02**

**హైదరాబాద్,జనవరి12(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నేతల పదవులు కాపాడలేక పోతున్నారు. వారు పార్టీ మారకుండా ఆపలేకపోతున్నారు. ఫలితంగా క్యాడర్ బలహీనం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. గత బీఆరెస్ ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చన్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై దీనిని ఆమోదించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాల్టీ పాలక వర్గాల్లో ఒక్కసారిగా అసమ్మతి భగ్గుమన్నది.



## వైసీపీకి షాక్స్..

**ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల హీటెక్కింది. సర్వేల ఆధారంగా సిట్టింగ్ సీట్లను వైసీపీ మారుస్తుండంతో కొందరి నేతలకు మింగుడు పడడం లేదు. టికెట్ దక్కని నేతలు ఒక్కొక్కరు గా పార్టీని వీడుతున్నారు.** **04**

టిక్కెట్ల వ్యవహారంతో జారుకుంటున్న నేతలు

టీడీపీలో చేరనున్న పార్థసారధి, పెండెం దొరబాబు

## వీగిన అవిశ్వాసం.. నెగ్గిన పనితనం

కొనసాగనున్న ప్రస్తుత చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు

**బెల్లంపల్లి జనవరి 12 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పై అవిశ్వాసం వీగిపోయింది. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రిసైడిరగ్ అధికారి హరికృష్ణ సమక్షంలో అవిశ్వాస సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత పై తొలత నిర్ణయించిన సమయం ప్రకారం 11 గంటలకు అవిశ్వాసం సమావేశం చేపట్టారు. అవిశ్వాసం సమావేశానికి హాజరైన 20 మంది కౌన్సిలర్లు మరి కొంత సమయం కావాలని కోరడంతో సమావేశాన్ని రెండు గంటలకు వాయిదా వేశారు.

వివరాలు 2 లో..

## కేటీఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావట్లేదు

ఓటమిని అంగకీరించలేని స్థితిలో బీఆర్ఎస్

మీడియా సమావేశంలో

**హైదరాబాద్,జనవరి12 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదని, ఓటమిని అంగీకరించే పరిస్థితిలో మాజీ మంత్రి కేటీఆర్ లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం తప్ప పనులు చేయలేదని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. అహంకారం వీడి అసలు విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రజలను ఎగతాళి చేసేలా, తీర్పును తప్పు పట్టేలా కెటిఆర్ వ్యవహార శైలి ఉందన్నారు. **02**



# దావోస్ సదస్సుకు సీఎం

- ఢిల్లీ నుంచి స్విట్జర్‌ల్యాండ్ వెళ్లనున్న రేవంత్
- అనంతరం లండన్‌కు
- పదిరోజుల పాటు టూర్

**హైదరాబాద్,జనవరి12(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరోజుల పాటు తెలంగాణ బయట ఉండనున్నారు. ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితరులతో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఆ తర్వాత ఆదివారం ఉదయం మణిపూర్ వెళ్ళి రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన ఢల్లీకి చేరుకుని అక్కడి నుంచే నేరుగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమ్మిట్‌కు హాజరవుతా రు. నాలుగైదు రోజుల పాటు అక్కడే ఉండి మరో మూడు రోజులు లండన్‌లో పర్యటిస్తారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్ లో ప్రతి సంవత్సరం ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు **02**



## మేడిగడ్డ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్

తనిఖీల్లో పలు రికార్డులు స్వాధీనం



**హైదరాబాద్,జనవరి12(నినాదం న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ జలసౌధ, మేడిగడ్డతో పాటు పలు చోట్ల ఏకకాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్స్ జరిగాయి. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల్లో అధికారులు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మేడిగడ్డ బ్యారేజీతోపాటు కన్నెపల్లి పంప్‌హౌస్‌లో రెండు టీఎంసీలు, మూడో టీఎంసీకి చెందిన పనులు, పంప్‌హౌస్‌ల ఫైళ్లపై అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్‌హౌస్‌లకు చెందిన ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7 లింక్‌లలో లింక్1 లోని నాలుగు ప్యాకేజీలుగా చేపట్టిన పనులకు సంబంధించిన కీలక ఫైళ్లపై అధికారులు ఫోకస్ పెట్టారు.

## అత్యంత పొడవైన సముద్ర సేతు ‘అటల్’

### అటల్ బ్రిడ్జిని ప్రారంభించిన మోడీ

**ముంబై,జనవరి12 (నినాదం న్యూస్):** దేశంలోనే అత్యంత పొడవై న సముద్రపు వంతెన అటల్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ ఈ బ్రిడ్జిని నిర్మించారు. సాధారణంగా ముంబయి నుంచి నవీ ముంబయికి చేరుకోవాలంటే గంటన్నర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ వంతెన అందుబాటులోకి రావడం వల్ల 20 నిముషాల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 21.8 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెనలో దాదాపు 16 కిలోమీటర్ల మేర నిర్మాణం అరేబియా సముద్రంపైనే ఉంటుంది. భూకంపాలు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పటిష్ఠంగా ఈ వంతెనను నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.17,840 కోట్లు ఖర్చు చేసింది. ఆరు లేన్స్ ఉంటాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు వాణిజ్య పరంగానూ ఇది ఎంతో **02**



## ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలియాలి

గ్రామాల వారీగా ప్రజలకు తెలియచేయాలి

సకాలంలో వైద్యం, మందులు అందేలా చూడాలి

ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం జగన్ ఆదేశాలు

**అమరావతి,జనవరి12 (నినాదం న్యూస్):** ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించుకోవాలనేదానిపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సకాలంలో మం దులు పంపిణీ చేయాలని, ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి అవసరమైన వారికి **02**



# పల్లెకు పయనం..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, బెంగుళూరు, చెన్నె వంటి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు ప్రయాణికులు తరలివస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రతి 20 కి.మీ ఓ క్రేన్, 30 కి.మీ అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 100 లేదా వాట్సాప్ నెంబర్ 8712662111ను సంప్రదించాలని భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. వాహనదారులకు ఏ సమస్య ఉన్నా 1033ను సంప్రదించాలని పేర్కొన్నారు. అటు, సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఏపీఎస్ఆర్టీసీ, టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నాయి. తెలంగాణ నుంచి 4.484 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీఎస్ఆర్టీసీ సైతం హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,725 బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తరువాత 1,500 బస్ సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. వీటికి అదనంగా మరో 1000 బస్సులను నడపనుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులు నడుపనున్నట్లు చెప్పారు. అలాగే బెంగళూరు, చెన్నెల నుంచి తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటితోపాటు విజయవాడ నుంచి కర్నూలు, అనంతపురం, తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. శనివారం నుంచి ఈ రద్దీ మరింత పెరగనుంది.ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ నెలకొంది. ఫలితంగా నిమిషాల వ్యవధిలోనే టోల్‌గేట్ దాటుతున్నాయి. గతంతో పోల్చితే టోల్‌గేట్ వద్ద గంటల తరబడి వేచి ఉండే సమస్య లేదు. ఫాస్టాగ్‌లో నగదు చెల్లింపుతో టోల్‌ప్లాజాల వద్ద సాఫీగా రాకపోకలు సాగుతున్నాయి. సాధారణ రోజుల్లో కంటే భారీగా వాహనాల రాకపోకలు పెరిగాయి.

## తగ్గిన కరోనా కేసుల సంఖ్య

మొదటిపేజీ తరువాయి

ఇక గురువారం ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో కరోనా మరణాల సంఖ్య 5,33,412కి చేరింది. ప్రస్తుతం దేశంలో 0.01 శాతం మాత్రమే యాక్టివ్ కేసులు రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.
మేడిగడ్డ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్

## మేడిగడ్డ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టు అంచనా వ్యయాలు, సవరించిన అంచనాలు సహా సంబంధిత ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభమైన 2016 నుంచి పూర్తయ్యే నాటికి గల రికార్డులు, పత్రాలు, ఫైళ్లను జీవో కాపీలను అధికారులు సీజ్ చేశారు. ఏఈ నుంచి సీఈ, ఈఎన్సీల స్థాయి వరకూ ఎంతమంది అధికారులు పని చేశారు? ఎవరైనా సస్పెన్షన్‌కు గురయ్యారా ఏసీబీకి పట్టుబడ్డారా? వారి ఆర్థిక వ్యవహార శైలికి సంబంధించిన డేటా కూడా సేకరిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలపై జ్యుడీషియల్ విచారణ కోసం సిట్టింగ్ జడ్జిని నియమించాలని తెలంగాణ హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధేకు లేఖ రాశామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆధారాలు తారుమారు చేస్తారనే ఉద్దేశంతో విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు ఉత్తమ్ వెల్లడిరచారు.

## దావోస్ సదస్సుకు సీఎం

మొదటిపేజీ తరువాయి

, మల్టీ నేషనల్ కంపెనీల కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమారమంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది దావోస్ సదస్సుకు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు ఆయన దావోస్‌లో పర్యటిస్తారు. తెలంగాణకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుతో పాటు లండన్ పర్యనటలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్ వెంట మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంఓ సెక్రటరీలు, ఓఎస్డీ తతదితరులు దావోస్ వెళ్తున్నారు. పది రోజుల తర్వాత తిరిగి ఈ నెల 23న సీఎం రేవంత్ నేతృత్వంలోని టీమ్ హైదరాబాద్‌కు తిరిగి వస్తుంది. ముఖ్యమంత్రిగా పాలన చేపట్టి నెల రోజులు దాటింది. తీరిక లేని షెడ్యూల్ తో బీజీగా ఉన్న రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడుల సాధన విషయంలో నిర్లక్ష్యం చూపించకూడదని అనుకున్నారు. దావోస్ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో ప్రతీ సారి తెలంగాణ ప్రతినిధి బృందం పాల్గొంటూ ఉంటుంది. ఈ సారి మిస్ కాకూడదన్న ఉద్దేశంతో వెళ్లాలనుకుంటున్నారు. కీలకమైన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నప్పటికీ.. ఆయన పది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.

## కేటీఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావట్లేదు

ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పెద్ద స్కాం అని, కాళేశ్వరం రీ డిజైన్ పెద్ద బోగస్ అని, కేవలం కమిషన్‌ల కోసం రీ డిజైన్ చేసారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్‌ను ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిధులను మళ్ళించిందన్నారు.

# మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు !

మొదటిపేజీ తరువాయి

అవిశ్వాస తీర్మానాలకు తెరలేచింది. మున్సిపాల్టీల్లో కౌన్సిలర్ల బలాబలాల్లో వేగంగా మార్పులు చోటుచేసుకుని అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. గత నాలుగు రోజుల్లో నాలుగైదు పెద్ద మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారింది. రాష్ట్రవ్యాప్తంగా 40కి పైగా మున్సిపాల్టీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆరెస్ రాష్ట్రంలోని 128 మున్సిపాల్టీల్లో, 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలను కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతోపాటు సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా బీఆరెస్ కౌన్సిలర్లు మెజార్టీగా అవిశ్వాసాలకు మద్దతు నిస్తున్నారు. స్థానిక అధికారం చేతుల్లోకి వస్తూండటంతో మున్సిపాల్టీల్లో అధికార సాధనకు పోటాపోటీ నెలకొంది. దీంతో అవిశ్వాస రాజకీయాలు జోరందుకోగా, అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. మూడేళ్లపాటు అధికారంలో ఉన్నవారిని చూసి తమకు కూడా అధికారం కావాలన్న లక్ష్యంతో కొందరు కౌన్సిలర్లు ఉన్నారు. మరికొందరు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి మారిపోతున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఆరు మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ పరిధిలో మేడ్చల్, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి, ఆదిబట్ల, నాగారం, పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలకు నోటీస్‌లు ఇచ్చారు. నల్లగొండ , బెల్లంపల్లి, నర్సాపూర్ లో బీఆర్ఎస్ పదవుల్నికోల్పోయింది. కొన్ని చోట్ల చైర్మన్లే కాంగ్రెస్ లో చేరిపోయి పదవులు కాపాడుకుంటున్నారు. చౌటుప్పల్, యాదగిరిగుట్ట చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో తాత్కాలికంగా పదవీగండం తప్పింది. జమ్మికుంట, ఇà`లలెందు చైర్మన్లపైన, ఆదిబట్ల చైర్‌పర్సన్‌పైన, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్‌పైన అవిశ్వాసం నోటీస్‌లు ఇచ్చారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆరెస్‌లో చేరి చైర్ పర్సన్ అయిన ఆర్తిక అప్పటి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో విబేధాలతో బీఆరెస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయుడు నిరంజన్‌రెడ్డి ఆమెకు వ్యతిరేకంగా తన మద్దతుదారులతో కలిసి అవిశ్వాసం నోటీస్ ఇచ్చారు. అవిశ్వాసం గండం గట్టెక్కేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాల్టీ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ అహ్మద్‌లపై పెట్టిన అవిశ్వాసం నాటకీయ ఫక్కీలో చివరి నిమిషంలో రద్దయ్యింది. 12మంది కౌన్సిలర్లకుగాను 9మంది అవిశ్వాసంపై సంతకాలు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ సాధించడంతో ఓటింగ్ పక్రియ ఆఖరి క్షణంలో నిలిచిపోయింది. నల్లగొండ జిల్లా నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాల్టీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ సైతం శుక్రవారం జరుగాల్సి వున్న హైకోర్టు స్టేతో అదికూడా ఓటింగ్ రోజునే నిలిచిపోయింది. భువనగిరిలో ఈ నెల 23న అవిశ్వాసంపై ఓటింగ్ జరుగనుంది. ఇప్పటికే కొంతమంది చైర్మన్లు హైకోర్టు స్టేలతో అవిశ్వాస గండాలను తాత్కాలికంగా అధిగమించిన నేపథ్యంలో మిగతావారు కూడా స్టేల కోసం కోర్టులకు పరుగెత్తుతున్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలియాలి



క్యాంప్‌ల ద్వారా వైద్యసేవలు అందించాలని సీఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి, మంత్రి విడదల రజని, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్`2పై చర్చించారు. ముందు జాగ్రత్త అనేది చాలా ముఖ్యమని, గ్రామంలో ప్రతి ఇల్లూ మ్యాపింగ్ జరగాలి.. ప్రతి ఆరు నెలలకోసారి డేటా అప్డేట్ చేయాలన్న సీఎం.. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అధికారులను ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ వైద్యసేవలు, ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదని.. సమీక్షలో మరోసారి సీఎం స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను ఎలా వినియోగించు కోవాలన్న అంశంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెగా ఆరోగ్యశ్రీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ స్టేటస్‌ను అధికారులు వివరించారు. నిర్ణీత టార్గెట్‌లోగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ స్టేటస్ వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ వైద్యసేవలు అందుతున్నాయి. ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు ఈ సమాచారం తెలియని వారు ఉండకూడదని సిఎం అన్నారు. నెట్ వర్క్ ఆస్పత్రులకు ఎలా వెళ్లాలన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలియాలన్నారు. అవేర్‌నెస్ అనేది పెంచాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి అనేది బాగా అవేర్‌నెస్ పెరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష అమలు, పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూతనిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న దానిపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. ప్రివెంటివ్ కేర్ అనేది ముఖ్యం, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి క్యాంపుల ద్వారా అవసరమైన వారికి వైద్యసేవలు అందాలని జగన్ అన్నారు. గ్రామాన్ని జల్లెడ పట్టాలి, ప్రతి ఆరునెలలకోసారి ఇది జరగాలన్నారు. ఏ గ్రామంలో ఎంతమందికి బీపీ, షుగర్ ఉన్నాయి, ఎంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు, వారికి అందే వైద్యసేవలు తదితర డేటా మ్యాపింగ్ అనేది జరగాలన్నారు. ప్రతి 6 నెలల కోసారి మీ రికార్డులు అప్డేట్ చేయాలన్నారు. గ్రామంలో 100 శాతం జరగాలి, ఎక్కడైనా ఆరోగ్యశ్రీ కార్డు మిస్ అయినా వారికి కూడా వైద్యం అందాలని అన్నారు. ప్రైమరీ ఇన్వెస్టిగేషన్ లో ఐడెంట్గిà చేసిన వారికి రీకన్ఫర్మేషన్ టెస్టులు చేయండని అన్నారు. ప్రతి సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని డ్రైవ్ చేయాలన్నారు. పబ్లిక్ అవేర్‌నెస్‌పై మరింత ఫోకస్ పెట్టాలన్నారు. నూతన మెడికల్ కాలేజీలకు సంబంధించిన స్టేటస్‌ను అధికారులు వివరించారు. వాటికి అవసరమైన ఎక్విప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. జిల్లాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 స్టేటస్ వివరించిన అధికారులు, మొత్తం 1338 క్యాంప్‌లు నిర్వహించగా, క్యాంప్‌లలో స్పాట్ టెస్టింగ్ 98,210 మందికి నిర్వహించినట్లు, 4,27,910 మంది ఓపీ ద్వారా వైద్యసేవలు పొందారని అన్నారు. విశాఖలో మెంటల్ కేర్ ఆసుపత్రి, విజయవాడ, తిరుపతిలో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్స్, రీజనల్ డ్రగ్ స్టోర్స్, తిరుపతి ఎస్‌వి మెడికల్ కాలేజ్‌లో పీజీ మెన్స్ హాస్టల్, అనంతపురం జీజీహెచ్‌లో బర్న్స్ వార్డ్, కర్నూలులో స్టేట్ క్యాన్సర్ ఇన్సిటిట్యూట్, జీఎంసీ కర్నూలులో ఎగ్జామినేషన్ హాల్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు వివరించారు.

# వీగిన అవిశ్వాసం.. నెగ్గిన పనితనం

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ శిబిరం కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వాయిదా అనంతరం రెండు గంటలకు సమావేశం నిర్వహించారు. అవిశ్వాస పరీక్షకు కోరం 22 మంది ఉండాలి. కానీ 20మంది మాత్రమే ఉండడంతో ప్రిసైడిరగ్ అధికారి హరికృష్ణ కోరం లేక అవిశ్వాస పరీక్ష వీగిపోయిందని ప్రకటించారు. 12 .30గంటలకు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస పరీక్ష కూడా వీగిపోయింది. కోరం లేక మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ పై తలపెట్టిన అవిశ్వాస పరీక్ష వీగిపోయిందని ఎన్నికల ప్రెసిడెంట్ అధికారి హరికృష్ణ ప్రకటించారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ యధావిధిగా పదవుల్లో కొనసాగనున్నారు. దీంతో బెల్లంపల్లిలో అవిశ్వాస రాజకీయాలకు తెరపడిరది.

**క్యాంపు నుంచి వచ్చిన అసమ్మతి సభ్యులు..**

మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ పై తలపెట్టిన అవిశ్వాస పరీక్షకు అసమ్మతి కౌన్సిలర్ 20 మంది ప్రత్యేక వాహనంలో క్యాంపు నుంచి వచ్చారు. సరిగ్గా 11 గంటల ప్రాంతంలో ప్రత్యేక వాహనంలో అసమ్మతి కౌన్సిలర్లు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాయానికి చేరుకున్నారు. అవిశ్వాస పరీక్షలో వీగిపోవడంతో అసమ్మతి కౌన్సిలర్లు నిరాశపడ్డారు.

**నైతిక విజయం మాదే..**

మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్లపై నైతిక విజయం తమదేనని అసమ్మతి కౌన్సిలర్లు దామెర శ్రీనివాస్, చంద్రశేఖర్, గడ్డం అశోక్ గౌడ్, అఫ్సర్ అన్నారు. అవిశ్వాస పరీక్ష సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. అవిశ్వాసానికి తగిన మెజార్టీ ఉన్నప్పటికీ కోరం 22 మంది లేరని అవిశ్వాసాన్ని వీగిపోయిందని అధికారులు చెప్పడాన్ని ఖండిరచారు. అవిశ్వాస సమావేశాన్ని బహిష్కరించినట్లు చెప్పారు. ఈనెల 27 వరకు సమయం ఉందని, మాకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ విషయమై కోర్టుకు వెళ్తామని వెల్లడిరచారు. సమావేశంలో 20 కౌన్సిలర్ పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

**ఇది రాజ్యాంగ విరుద్ధమన్న మమత**

**కోల్‌కతా:** ఒకే దేశం ఒకే ఎన్నికపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై ఏర్పాటు చేసిన కమిటీకి టీఎంసీ తన అభిప్రాయాన్ని తెలిపింది. అసెంబ్లీ, లోక్ సభకు ఒకేసారి ఎన్నిక నిర్వహించడం అనేది భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధమని అభిప్రాయపడిరది. దేశంలో తొలిసారి 1952లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకేసారి ఎన్నిక జరిగిందని గుర్తు చేసింది. ఆ తర్వాత అసెంబ్లీ, పార్లమెంట్‌లో సంకీర్ణ ప్రభుత్వాలు కూలడంతో ఎన్నికల నిర్వహణ అనివార్యమైందని చెప్పుకొచ్చారు. అందుకోసమే దేశంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కోసారి జరుగుతున్నాయని తెలిపారు.

# వైసిపికి షాకులమీద షాకులు

**అమరావతి:** కొందరు తెలుగుదేశంపార్టీలో చేరగా, మరికొందరు చేరేందుకు సిద్ధం అవుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు వైసీపీ ఇంచార్జీలను ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఆ అభ్యర్థే ఎన్నికల్లో పోటీ చేస్తారని పార్టీ స్పష్టంచేసింది. టికెట్ దక్కదని తెలిసి పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే సీనియర్ నేత సి రామచంద్రయ్య, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ అధికార పార్టీకి రాజీనామా చేశారు. వారి బాటలో పార్ధసారథి, పెండెం దొరబాబు చేరబోతున్నారు. మాజీ మంత్రి, సీనియర్ నేత పార్ధసారథి వైసీపీని వీడేందుకు సిద్ధమయ్యారు. పెనమలూర్ టికెట్ విషయంలో హైకమాండ్ నుంచి స్పష్టత లేదు. సీఎం జగన్‌ను కలిసినప్పటికీ హామీ రాలేదు. పెనమలూర్ కాకుండా గన్నవరం టికెట్ ఇస్తామని ప్రతిపాదన చేశారని తెలిసింది. అక్కడి నుంచి పోటీ చేసేందుకు పార్ధసారథి సుముఖంగా లేరు.

పెనమలూర్ నియోజకవర్గంతో తనకు 25 ఏళ్ల అనుబంధం ఉందని చెబుతున్నారు. ఇక్కడి నుంచి కాకుండా గన్నవరం టికెట్ ఎందుకు ఇస్తానని చెబుతున్నారని అడిగారు. శుక్రవారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అవుతారు. తెలుగుదేశం పార్టీలో చేరతారని అతని అనుచరులు చెబుతున్నారు. పెనమలూరు టికెట్ ఇస్తామని మాట ఇచ్చారని, అందుకే టీడీపీలో చేరనున్నారని విశ్వసనీయ సమాచారం. పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా పార్ధసారథి బాటలో నడవనున్నారు. వైసీపీకి రాజీనామా చేస్తారని విశ్వసనీయ సమాచారం. వచ్చే ఎన్నికల్లో టికెట్ నిరాకరించడంతో టీడీపీలో చేరతారని తెలిసింది. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీగా కాకినాడ ఎంపీ గీతకు బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం దొరబాబు పుట్టిన రోజు కావడంతో అనుచరులతో సమావేశం నిర్వహించారు. వారి అభీష్టం మేరకు టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాజీమంత్రి, సీనియర్ నేత సి రామచంద్రయ్య వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేశారు. మూడేళ్ల పదవీ ఉండగానే ఎమ్మెల్సీ పదవీకి రిజైన్ చేశారు. టీడీపీ`జనసేన కూటమితో రాష్ట్రానికి మంచి, అందుకే తెలుగుదేశం పార్టీలో చేరానని తెలిపారు. తన కోడలు` బ్రాహ్మణి క్లాస్ మేట్స్ అని, అందుకే పార్టీ మారానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఖండిరచారు. రాజంపేట ఎమ్మెల్యే టికెట్‌ను తన కుమారుడికి ఇప్పించేందుకు టీడీపీలోకి వచ్చానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నానని, మధ్యలో ఇతర పార్టీలకు వెళ్లింది వాస్తవమేనని రామచంద్రయ్య వెల్లడిరచారు. కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ వైసీపీకి రాజీనామా చేశారు. కర్నూలు పార్లమెంట్ పార్టీ ఇంచార్జీ పదవీ నుంచి తప్పించడంతో పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవీకి రాజీనామా చేశారు. సీఎం జగన్‌ను కలిసేందుకు ప్రయత్నించిన వీలు కాలేదని తెలిపారు. ఇలా ఒక్కో నేత వైసీపీని వీడుతున్నారు. టికెట్ ఇవ్వకపోవడం ఓ కారణమైతే, గుర్తింపు లభించడం లేదని మరొకరు అంటున్నారు.

# అత్యతం పొడవైన సముద్ర సేతు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడిరచారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జ్ఞాపకార్థం ప్రభుత్వం ఈ వంతెనకు అటల్ బ్రిడ్జి అని పేరు పెట్టింది. ప్రత్యేకత ఏంటంటే...ఈ వంతెనపై ఓపెన్ టోలింగ్ సిస్టమ్ ఉంటుంది. అంటే...వాహనం ఆగకుండానే ఆ టోల్ గేట్‌ని దాటుకుంటూ వెళ్లిపోవచ్చు. ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జీలు డెబిట్ అయిపోతాయి. టోల్ ధర రూ.250గా నిర్ణయించారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేశారు. దాదాపు ఏడేళ్ల పాటు శ్రమించి దీన్ని పూర్తి చేశారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌కి, జవహర్‌లాల్ ఎయిర్‌పోర్ట్‌ని లింక్ చేయనుంది ఈ వంతెన. అయితే..బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్‌లకు మాత్రం ఈ బ్రిడ్జ్‌పై అనుమతి లేదు. ముంబై: దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెన 'అటల్ బిహారి వాజ్‌పేయి సెవ్రి` న్వశేవ అటల్ సేతు' ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు, అనుసంధానాన్ని పటిష్టం చేసి ప్రజలకు రాకపోకల సౌకర్యాన్ని సులభతరం చేయాలనే ప్రధాని విజన్‌లో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. 2016 డిసెంబర్‌లో ఈ బ్రిడ్జికి మోదీ శంకుస్థాపన చేశారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన 21.8 కిలోమీటర్ల సిక్స్ లేన్ బ్రిడ్జి ఇది.ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, నవీ ముంబై అంతర్జాతీయ విమానాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీ ఉంటుంది. పుణెళి, గోవా, దక్షిమ భారత దేశానికి కూడా తక్కువ సమయంలో ప్రయాణించవచ్చు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింగ్ ద్వారా నాలుగు చక్రాల వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే వీలుంది. మోటార్ బైక్‌లు, ఆటో రిక్షాలు, ట్రాక్టర్లు ఈ బ్రిడ్జిపై అనుమతించరు. ప్రాజెక్టు కారణంగా ఆవాసం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం పరిహారం అందిస్తోంది రాష్ట్రంలో రూ.30,500 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాసిక్‌లోని తపోవన్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రీయ యువ మహోత్సవ్‌ను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు నుంచి 16వ తేదీ వరకూ ఏటా జాతీయ యువజన ఉత్సవాలను దేశమంతటా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మహారాష్ట్ర ఈ ఉత్సవాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ సందర్భంగా మోదీ



మాట్లాడుతూ, ఈరోజు భారతదేశంలోని యువశక్తిని చాటే రోజని, బానిసత్యం రోజుల్లో దేశానికి కొత్త శక్తిని నింపిన స్వామి వివేకానందకు అంకితమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశంలో నారీశక్తిని చాటిన రాజమాత జిజాబాయ్ జయంతి కూడా ఇదేరోజని చెప్పారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా నాసిక్‌లో రోడ్‌షో నిర్వహించారు. నగరంలోని శ్రీ కాలారామ్ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# సంపాదకీయం

## అయోధ్యను రాజకీయం చేయడం తగదు !

రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణం చెబుతుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు రముడిగురించి ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమ డిరప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌంద ర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసా యాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజపంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీ జలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు. అంతటి మహత్తు కలిగిన అయోధ్య కాలక్రమంలో దాడులకు గురయ్యింది. అయోధ్య అంటే రాముడు..అయోషధ్య అంటే రామయాణం.. ఇది భారతీయ ఇతిహాసగాధ. భారీతీయులు అందరికీ విడదీయరాని అనుబంధం కలిగిన విషయం. అయోధ్య అంటే భారతీయం.. అయోధ్య, కాశీ, మధుర అన్నవి భారత జాతి ఔన్నత్యానికి, అనుబంధానికి, ఆధ్యాత్మికతకు సంకేతాలు. వీటిని ఎవరు ఎందుకు వివాదం చేశారు. చరిత్ర చదివితే తెలుస్తుంది. ఈ దేశంపై ముష్కరుల దాడిలో పవిత్రమైన ఈ ప్రదేశాలు దాడికి గురయ్యాయి. మన జాతికి మాయని మచ్చగా మిగిలాయి. ఇందులో అయోధ్య ఒక్కటే కోర్టు సంకెళ్లు తెంచుకుని సర్వాంగసుందరమైన ఆలయంగా..అవతరించబోతున్నది. దీనిని రాజకీయం చేయడం కోసం కొందరు తెగించడం క్షమించరాని విషయం.

అయోధ్యలో ఆలయం పూర్తి కావస్తున్న తరుణంలో 22న ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. భారతీయులు అంతా ఎంతో ఉత్సుకతో ఎదురుచూస్తున్న వేళ కొందరు తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. అయోధ్య ఆలయ ప్రతిష్టాపనకు రావాలని కాంగ్రెస్ పెద్దలకు ఆహ్వానం పంపితే..రాజకీయ ప్రకటనలు చేసి తప్పించుకోవడం దారుణం. ఇదేదో బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా అభివర్ణించడం దారుణం కాక మరోటి కాదు. ఇది భారతజాతికి సంబంధించిన కార్యక్రమం. ఇందులో బిజెపి ముందువరసలో ఉండవచ్చుగాక..కానీ ఇది ప్రజలకు సంబంధించిన విషయం. విషయంలో వందల ఏళ్లుగా అన్యాయం జరుగుతున్నా.. నోరుమెదప కుండా.. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరిమితం అయిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు హిందూ మతాన్ని అవమానించేదిగా ఉంది. రాముడిని అవమానించేదిగా ఉంది. కాంగ్రెస్ నేతలు ప్రతిష్టాపనకు వెళ్లడం ద్వారా గొప్ప మనసును చాటుకోలేక పోయారు. ఇకపోతే కొందరు మతాచార్యులు కూడా ఏవో కారణాలతో రాలేమని చెప్పడంతో ఒరిగిందేమీ లేదు. రామాలయంలో 22న రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తాను రావడం లేదని పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద చెప్పారు. భవిష్యత్‌లో అయోధ్య వెళ్లి రాముడిని సందర్శిస్తానని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ ఎంపి ఓవైసీ కూడా నోరు పారేసుకున్నారు. వందల ఏళ్లుగా ప్రార్థనలు చేస్తున్న ప్రాంతం మనది కాకుండా పోతోందని రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. అయోధ్య బాబర్ సంస్థానం కాదు. బాబరు ఈ దేశంపై దాడి చేసిన దుర్మార్గుడు అన్న విషయం ఓవైసీ గుర్తిస్తే మంచిది. ఇక్కడ రాజకీయాలు పక్కనపెట్టి అంతా అయోధ్య గురించే ఆలోచించాలి అయితే అయోధ్య రథయాత్ర చేపట్టిన బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి ఆహ్వానం ఇస్తూనే అసలు కార్యక్రమానికి రావద్దని చెప్పినట్లు నిర్వాహకులు ప్రకటించారు. అద్వానీ (96), మురళీమనోహర్ జోషి(90) లాంటిపెద్దవారు వచ్చి ఇబ్బందిపడతారని అందువల్లనే రావద్దని చెప్పామని అంటున్నారు. అలాంటప్పుడు వారిని ప్రత్యేకంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది. ఇకపోతే రామాలయ ప్రతిష్టాపన గురించి కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలే తీవ్రంగా ఉన్నాయి. రాజకీయ పార్టీగా వారు వెళ్లాలి. ఇది అందరి కార్యక్రమని చెప్పాలి. మమతా బెనర్జీ కూడా వెళ్లనని ప్రకటించారు. ఈ క్రమంలో అందరూ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఇది మోడీ వ్యక్తిగత కార్యక్రమం ఎంతమాత్రం కాదు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి చూస్తున్నదనే విమర్శలను కాంగ్రెస్ చేయడం కూడా తగదు. వారుకూడా రాముడి పేరుతో ముందుకు సాగితే మంచి ఫలితాలు రవచ్చేమో..!

## ప్రతీకారంతోనే పులులను మట్టుబెడుతున్నారా?

మన జాతీయ జంతువు పులి.కానీ వాని జాతి అంతరించి పోయే లా వుంది.ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న వరుస పులుల మరనం అందరినీ కలవరానికి గురిచేస్తోంది.ఒకప్పుడు ధట్ట మయిన అడవుల లో పులులు వుండేవి.కానీ నేడు అడవులు తగ్గి పోవడం వల్ల పులుల సంఖ్య తగ్గి పోతుంది.వేటగాళ్లు,స్మగ్లర్లు కూడా పులి గోర్లు,చర్మం కోసం వానిని వేటాడి చంపడం జరుగుతుంది. పెద్దపులుల కదలికలు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. కాగజ్‌నగర్ మండలం దారిగాం శివారులో ఒక ఆడపులి తీవ్ర గాయాలతో మృత్యువాత పడిన సంఘటన అటవీశాఖ అధికారుల్లో కలకలం రేపుతుండగా, తూర్పు, పశ్చిమ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో, ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలో పెద్దపులుల సంచారం పెరిగిపోతున్నా అటవీశాఖ యంత్రాంగం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందనీ ఆరోపణలు వస్తున్నాయి.. పొరుగు మహా రాష్ట్రలోని తాడోబా వన్యప్రాణి విభాగం నుండి ప్రాణహిత నది దాటి కాగజ్‌నగర్, జైపూర్, చెన్నూరు వరకు కారిడార్‌గా ఏర్పడి పెద్దపులులు వలస వస్తున్నా వాటి ఆవాసం, సంరక్షణ గురించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.అలాగే సమీప గ్రామాలకు పులులు రావడం పశువులు మీద దాడి చేయడం లాంటి ఘటన ల వల్ల సమీప గ్రామాలలో నివసించే ప్రజలు ఆవుల కు విషం ఇచ్చి వాని ద్వారా పులులకు ఎర వేసి మట్టుపెడుతూ వున్నట్లు అటవీ శాక అధికారులు అంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా పెన్‌గంగ నదీ పరివాహక ప్రాంతం పరిధిలోని తాంసి కె, భీంపూర్ మండలాల్లో రెండునెలల పాటు పులుల సంచారం పెరుగడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. మైదాన ప్రాంతాల్లోకి పులులు రావడంతో ఇక్కడి ప్రజలు టెన్షన్ పడగా ఆతర్వాత తిరిగి మహారాష్ట్రలోని తాడోబా ప్రాంతానికి వెనక్కి వెళ్లడంతో ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ప్రాణహిత సరిహద్దులోని కాగజ్‌నగర్ రూరల్ మండలం దారిగాం శివారులో ఆడపులి మృత్యువాత పడ్డ సంఘటన అటవీశాఖాధికారుల్లో అలజడి రేపింది. మరో ఆడ పులితో ఘర్షణ పడి రెండు పులులు దాడి చేసుకున్న ఘటన లోనే రెండుసంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపులి మృత్యువాత పడిరదని, మరో పశువు కూడా చనిపోయిందని అటవీశాఖ అధికారి మీడియా సమావేశంలో వెల్లడిరచారు. అయితే ఇటీవల జరిగిన పులుల సంచారం, పశువులపై దాడుల సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి.ముందుగా రెండు పులులు అవాస ఆధిపత్య పోరులో ఒకటి మరణించిందనే ఆరోపణలు వస్తున్నాయి.కానీ పశువుల కళేబరాలు వుండటం అనుమానాలకు తావు ఇచ్చింది.గత రెండు ఏళ్ల నుండి ఈ ప్రాంతం లో ఆరు పశువులు పులుల దాడిలో మరణించినా పశువుల యజమానులకు నష్ట పరిహారం అందలేదనే విమర్శలు వచ్చాయి.ఇప్పటికైనా పులుల సంరక్షణకు ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని మనవి.పులుల సంతతి పెంచేలా అటవీ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రం లో వున్న పులుల సంఖ్య ను అధికారికంగాగా వెళ్ళడిరచాలి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం కొత్త ప్రభుత్వం పాటు పడాలి.వరుస పులుల మరణాలకు కారకులైన వారిపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని మనవి.ఈ ఘటన మీద సమగ్ర దర్యాప్తు చేయాలని మనవి.

కామిడి సతీష్ రెడ్డి,
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
9848445134



## అయోధ్యలో వైభవంగా ఉత్సవాలు

### ఉత్సవాల్లో భాగం కావడం సుకృతం ప్రధాని మోదీ భావోద్వేగం..



**న్యూఢిల్లీ:** ఈ నెల 22వ తేదీన అయోధ్య ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకకు ముందుగా దాదాపు 11 రోజుల పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ క్రమంలోనే 'అనుష్ఠానం' కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ మేరకు స్వయంగా మోదీ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో వాయిస్ మెసేజ్‌ని అప్‌లోడ్ చేశారు. ఇలాంటి గొప్ప ఉత్సవాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఇదో చారిత్రక ఘటన అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. 'అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మరో 11 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ వేడుకను నా చేతుల మీదుగా జరగాలనే ఆ దేవుడు నాకీ జన్మ ఇచ్చినట్టున్నాడు. దేశ ప్రజలందరికీ ప్రతినిధిగా నేనీ ప్రాణప్రతిష్ఠ చేస్తాను. శుక్రవారం నుంచి 11 రోజుల పాటు పలు కీలక కార్యక్రమాలు జరుగుతాయి. అసలు ఈ ఘట్టాన్ని తలుచుకుంటేనే నేను భావోద్వేగానికి లోనవుతున్నాను. నా జీవితంలో ఇలాంటి అనుభూతి కలగడం ఇదే తొలి సారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీవితంలో ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా వస్తాయని, ఇదంతా ఆ దైవ సంకల్పమే అని భావోద్వేగానికి లోనయ్యారు ప్రధాని మోదీ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామ భక్తులంతా ఉప్పొంగిపోయే సందర్భమని అన్నారు. ప్రతి చోటా రాముడే కనిపిస్తున్నాడని చెప్పారు. అయోధ్య రామ మందిరాన్ని దేశానికే తలమానికంగా నిలిచేలా నిర్మించారు. ఈ ఆలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కేవలం 11 రోజులు మాత్రమే ఉంది. జనవరి 22న ఈ ఆలయాన్ని పలువురు ప్రముఖుల చేతుల మీదుగా హోమాది క్రతువులు నిర్వహించి శ్రీరాముని విగ్రహాలను ప్రతిష్ఠించబోతున్నారు. ఈ మహోత్తర ఘట్టాన్ని వీక్షించేందుకు యావత్ దేశం సహస్రకోటి కళ్లతో దురుచూస్తోంది. ఈ తరుణంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ఒక ట్వీట్ చేశారు. అయోధ్య రామలాలా విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులు మాత్రమే ఉంది. ఈ అద్భుతమైన ఘట్టంలో మీ అందరి తరఫున పాల్పంచుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభువు మీ అందరి ప్రతినిధిగా నన్ను ఎంచుకుని నాకు ఈ మహదావకాశాన్ని కల్పించారని వివరించారు. అందుకే నేను దీక్ష చేపట్టాలని సంకల్పించానన్నరు. పురాణ ఇతిహాసాల ప్రకారం విగ్రహ ప్రతిష్ఠ అనేది అనేక నియమాలతో కూడిరదని చెప్పారు. అందులో భాగంగా రామ భక్తుడిగా, ఆధ్యాత్మిక సాధన స్ఫూర్తితో ప్రధానమంత్రి రామమందిర ప్రతిష్ఠాపనకు అంకితమయ్యారు. దీని కోసం ప్రధానమంత్రి తన దినచర్యలో బ్రహ్మముహూర్త లేవడం, ప్రాణాయామ సాధన చేయడం, సాత్విక ఆహారాన్ని స్వీకరించడం వంటివి పాటించేందుకు సిద్ధమైనట్లు వివరించారు. ఇలా 11 రోజుల పాటు విధిగా కఠోర తపస్సుతో ఉపవాసం దీక్షను పాటించాలని ప్రధాని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఎక్స్ ట్విట్టర్ వేదికగా దేశప్రజలకు సందేశాన్ని ఇచ్చారు.

## బాబర్ అంటే కాంగ్రెస్‌కు ప్రేమ

### సమాధిని సందర్శించిన ఫోటో విడుదల

**అయోధ్య :** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం బీజేపీ ` కాంగ్రెస్ మధ్య అగ్గిరాజేసింది. కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమం అని, రాలేమని కాంగ్రెస్ పార్టీ స్పష్టంచేసింది. కాంగ్రెస్ పార్టీ తీరును అసోం సీఎం హిమంత బిశ్వ శర్వ తప్పుపట్టారు. బాబర్ సమాధి వద్ద రాహుల్ గాంధీ ఉన్న ఫొటోను హిమంత శర్మ షేర్ చేశారు. 'రాహుల్ ఒక్కరే కాదు, మూడు తరాల నేతలు బాబర్ సమాధిని సందర్శించారు. హిందువులు అంటే వారికి అంత ద్వేషం ఎందుకు..? రామ్ లల్లా అంటే విద్వేషంతో ఎందుకు ఉన్నారు' అని ట్వీట్ చేశారు. 2005లో రాహుల్ గాంధీ ఆఫ్ఘనిస్థాన్ వెళ్లిన సమయంలో రాహుల్ గాంధీ ఫొటో దిగారు. ఆ ఫొటోను హిమంత శర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హిమంత శర్మ తీరును కాంగ్రెస్ పార్టీ ఖండిరచింది. 'ఆలయం, మసీదుకు వెళ్లడం అనేది ఒకరి ఇష్టానికి సంబంధించిన అంశం. దానిని బీజేపీ ఎందుకు రాజకీయం చేస్తుంది. భక్తిని రాజకీయం చేయడం సరికాదు' అని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘఢ్ కౌంటర్ ఇచ్చారు.

## యోగికి అయోధ్య ఆహ్వానం

### మరే సిఎంకు అందని పత్రిక రామభక్తుల కోసం గుజరాత్ లడ్డూలు

**అయోధ్య:** శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య ముస్తాబైతున్నది. మరో పది రోజులే గడువు ఉండటంతో చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగనుంది. దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులుహాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోసం దళిత ప్రముఖుల కుటుంబాలకు, కరసేవకులకు, పలువురు ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. కానీ సీఎంలలో ఒక్క యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు తప్ప మరే సీఎంకు ఆహ్వానం అందలేదు. ఆతిథ్య రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా ఇతర ఏ ముఖ్యమంత్రికి ఆహ్వానం అందలేని రామాలయ వర్గాలు వెల్లడిరచాయి. గుజరాత్‌లోని వారణాసికి చెందిన మిఠాయి తయారీదారులు రామమందిర ప్రారంభోత్సవ వేడుక కోసం 45 టన్నుల లడ్డూలను తయారు చేయనున్నారు. స్వచ్ఛమైన దేశీ నెయ్యితో ఈ లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ నెల 22న రామ్ లాలాకు ప్రసాదంగా వీటిని అందించనున్నారు. ఈ లడ్డూలను వీరు జనవరి 6 నుండి తయారు చేస్తున్నారు. రోజుకు 1200 కిలోల లడ్డూలను తయారుచేస్తున్నారు.

## అసలు నిజం

వేటగాడా...
నీ ఇనుప కంచెల పైనుండి ఎగురుతున్న
మా రెక్కల చప్పుడు విని గాబరాపడుతున్నావెందుకు?
మా స్వేచ్ఛా కువకువలు విన్న మనుషులు
ఆకాశానికేయి తలెత్తి చూస్తే కంగారుపడుతున్నావెందుకు?
ఆ స్వేచ్ఛా కువకువలు వారిలో
ఎగారాలనే కాంక్షను రగిలిస్తాయనే భయమా?
వెటగాడా..
మా రెక్కలిరిసి నీ ఇనుప గోడల మధ్యనే
మము బంధించినావు కదా? అయినా...
నీవు బెరుకుబెరుకుగానే ఉంటున్నావెందుకు?
గాలితో జరుపుతున్న మా కువకువల సంభాషణలను నీ నిఘాయంత్రం తర్జుమా చేయలేక
పోతున్నందుకా?
వేటగాడా...
నీ ఇనుప గోడల మధ్యనే ఉన్న
మా కుదురు నిదురను తలచి
నీవు నిదురలోనే ఉలిక్కిపడుతున్నావెందుకు?
మా నిదురల్లో నీ ఇనుప గోడలను
బద్దలు చేసే ఆలోచనలేవో చేస్తున్నామని
మా కలల్లో నూతన స్వేచ్ఛా ప్రపంచాలనేవో
కలగంటున్నామనే తలపులు నీ బుర్రను
చిందరవందర చేసి నీ నిదురను చెడగొడుతున్నాయా?
వేటగాడా..
నీ మొరటు దెబ్బలకు తట్టుకుని నిలబడుతున్న
మా దైర్యమేందో తెలియక తలను బండకేసి
బాధుకుంటున్నావా?
మృత్యువులోనూ...మరో ప్రపంచాన్ని స్వప్నించడమే మా దైర్యం
వేటగాడా...
నీవెరుగని ఓ నిజాన్ని నీకు చెప్పనా...
స్వేచ్ఛగా ఎగరడం, స్వేచ్ఛగా కూయడమనే
మా సహజ గుణాన్ని నిర్మూలించడం
నీవల్ల కాదు... నీ వల్ల కాదు....



దిలీప్.వి
జిల్లా ప్రధానకార్యదర్శి
మానవ హక్కుల వేదిక
ఉమ్మడి వరంగల్ జిల్లా

## స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

### పదేళ్ల నిరంకుశం నుంచి బటపడ్డ మన తెలంగాణ సిఎం రేవంత్ పనితీరు...పద్దది బాగుంది నెలరోజుల పాలనపై కోదండరామ్ విశ్లేషణ



హైదరాబాద్ : తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యామేలిందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్ కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. జీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తేస్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపతనో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పాపప్రక్షాళనకు కూడా పూనుకోవడం ఆహ్వానించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అవేమి అధికారాన్ని అనుభవించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంమలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయాలని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండిరటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైకమాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుంటారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటున్నారని చెబుతున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండారంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్ఎస్ పై నైతికంగా పైచేయి సాధించినట్లవుతుంది. కోదండరాం కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో భాగంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ





- సెరినిటిలో... అంగరంగ వైభవంగా జరిగిన సంక్రాంతి వేడుకలు
- సెరినిటి మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి
- ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...
- వేషధారణలో అలరించిన విద్యార్థులు...
- ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి పురస్కారం...



**కాప్రా, జనవరి12(నినాదం న్యూస్):** తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని సెరినిటి మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాగారంలోని సెరినిటి మోడల్ హైస్కూల్ లో వందలాది మహిళలు పాల్గొని రెండు ప్రాంగణాలలో కోలాహలంగా ముగ్గులు వేస్తూ, సంక్రాంతి వేషధారణలో విద్యార్థులు అంగరంగ వైభవంగా, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పతంగులను ఎగురవేశారు. స్వామి వివేకానంద 161వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముగ్గులలో పోటీల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సెరినిటీ మోడల్ హై స్కూల్ ముఖ్య కార్యదర్శి నోముల వసంత బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు విద్యార్థి దశలోనే సంక్రాంతి పండుగ విశిష్టతను, ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ప్రత్యక్షంగా స్కూల్ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ పునర్నిర్మాణం పనులు ప్రారంభం

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్..



**సదాశివపేట, జనవరి 12(నినాదం న్యూస్):** సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలోని పీర్ల మజీద్ పునర్నిర్మాణ పనులను శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివరాజ్ పాటిల్ , గ్రామ సర్పంచ్ శ్రీహరి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ శివరాజ్ పాటిల్ కుల మతాలకు అతీతంగా దైవానుగ్రహంతో ఆధ్యాత్మికత వెళ్ళు వెరిసేలా అన్ని కులాల వారికి తన సొంత ఖర్చులతో సహాయం అందించడం అభినందనీయమని, అందులో భాగంగా నేడు కంబాలపల్లి గ్రామంలో పీర్ల మజీద్ పునర్నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయలు అందించడం అభినందనీయమని అన్నారు. మునుముందు కూడా కులమతాలకు అతీతంగా సమాజ సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొండ యాదమ్మ కృష్ణ, గ్రామ ఎంపీటీసీ మన్నె భాస్కర్, గ్రామ ఉపసర్పంచ్ జాన్ సుభాష్, గ్రామ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడూరి రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్




**మల్కాజిగిరి, జనవరి 12(నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ బస్టాండ్ వద్ద శుక్రవారం కృప బైక్స్ ఎంటర్ ప్రైజెస్ షోరూమ్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు బైక్ షోరూం నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, వారికి మంచి సర్వీసును అందిస్తూ, వినియోదారుల మన్ననలను పొందుతూ, వ్యాపార రంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రభాకర్



**సదాశివపేట, జనవరి 12(నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం రూపొందించిన క్యాలెండర్ ను శుక్రవారం సదాశివపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. పద్మశాలీలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని తెలిపారు. అనంతరం చింతా ప్రభాకర్ ను జిల్లా పద్మశాలి సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ముఖ్య సలహాదారుడు గొంట్యాల పండరి, ప్రధాన కార్యదర్శి కొప్పెరి వెంకట హరిహర కిషన్, ఉపాధ్యక్షులు నక్క రాఘవులు, యాగ్ని మురళి, కోశాధికారి పోల పుండరీకం, ఉత్సాహ కార్యదర్శులు కలివేముల పెంటయ్య, బైరి భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ రమేష్, పాలడుగు రాము, సోలాపురం లక్ష్మణ్, వడ్డేపల్లి సుదర్శన్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఇంటింటికి శ్రీరాముని జెండా...



**సదాశివపేట, జనవరి 12(నినాదం న్యూస్):** శ్రీరామ ప్రాణ ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి పైన శ్రీరాముని జెండా రెపరెపలాడాలనే ఉద్దేశంతో సదాశివపేట పట్టణం హట్కరిపేట లోని శ్రీ రామలింగ చౌడేశ్వరి మాత మందిరం సమాజ గౌరవ అధ్యక్షుడు కనక బుచ్చప్ప మరియు సమాజ సభ్యులు వారధి కాశీనాథ్ సౌజన్యంతో హట్కరిపేటలోని ప్రతి ఇంటికి శ్రీరాముని జెండాలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం ప్రధాన కార్యదర్శి సంతోష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట, జనవరి 12(నినాదం న్యూస్):** యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలో 1983-84 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ యువత జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి స్వామి వివేకానందుడు స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం, ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఓదెల మాణిక్యరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అంజయ,వీరేశం,1983-84 పదవ తరగతి బ్యాచ్ మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన మేయర్‌కు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సవత్సర అవార్డు కైవసం చేసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని పలువురు నేతలు అభిమానులు, హిల్ కౌంటీ వాసులు,సీనియర్ నాయకులు,యువ నాయకులు, నిజాంపేట్ గ్రామస్థులు, ఇతర ముఖ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రశంసలు శుభాకాంక్షలు.ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందిన నేపథ్యంలో మేయర్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ దంపతులకు అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను, శ్రీ రాముడి చిత్ర పటాన్ని అందించిన శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర సభ్యులు.

# ఇది నా గెలుపు కాదు, ప్రజల గెలుపు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** తనను గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేపట్టిన కృతజ్ఞత యాత్రలో భాగంగా ఆరవ రోజు శుక్రవారం 129 - సూరారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్, అయ్యప్ప సొసైటీ, సూరారం విలేజ్, విశ్వకర్మ కాలనీలలో కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గెలిచింది నేను మాత్రమే కాదని, అభివృద్ధిని కోరుకునే మనందరం గెలిచామన్నారు. మీ ఇంట్లో బిడ్డగా భావించి నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపేందుకే ఈ కృతజ్ఞత యాత్రను నిర్వహిస్తున్నానన్నారు. మీరు అందించిన ఈ విజయంతో రెట్టింపు ఉత్సాహంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిని చేపడదామన్నారు. కృతజ్ఞత యాత్ర లో ఎమ్మెల్యే కు ఆయా కాలనీలవాసులు ఘన స్వాగతం పలికారు. కృతజ్ఞత యాత్ర చేపట్టిన ప్రతి కాలనీలలో ఆయా కాలనీలో చెందిన అసోసియేషన్ సభ్యులు పార్టీ శ్రేణులు అభిమానులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రెటరీ సిద్ధిక్, నాయకులు బషీరుద్దీన్, మన్నే బాలేష్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

- స్వామి వివేకానందకి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**మల్కాజిగిరి, జనవరి 12(నినాదం న్యూస్):** స్వామి వివేకానంద 161 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ లోని గౌతమ్ నగర్ లోని వివేకానంద విగ్రహానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రేమించడం ఎలాగో, ఉద్ధరించడం ఎలాగో నేర్పిన మహానాడు స్వామి వివేకానంద అని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రాము యాదవ్, సిద్ధి రాములు, బాచి, నర్సింగ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పోతుల వినోద్ యాదవ్



**మల్కాజిగిరి, జనవరి 12(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం తన నివాసంలో మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేసి, భగవద్గీత పుస్తకమును బహూకరించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాల అమలుతోపాటు, మంచి పాలన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా కార్పోరేటర్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి జన్మదిన వేడుకలు చంద్రగిరి నగర్ లో నవాబ్ భాయ్ ఆధ్వర్యంలో, బాలయ్య నగర్ లో నాగేష్, పార్వతి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల శేషగిరి యువసేన సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు పాల్గొన్నారు.

**రావి నారాయణరెడ్డి నగర్‌లో..**

గాజులరామారం125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి జన్మదిన వేడుకల సందర్భంగా రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ లో మురళీకృష్ణ, రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ 2లో బుల్లెట్ శ్రీను స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం దేవేందర్ నగర్లో డాక్టర్ మచ్చేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల శేషగిరి యువసేన సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

- విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ లో వల్లపు వేణు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశ ఔన్నత్యం, ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. ఆయన బోధనలు యువతకు ఎంతో స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగిస్తాయని అందుకే ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఆ మహనీయుడు ఆలోచనలు బోధనల నుండి ప్రతి యువకుడు స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహ కమిటీ సభ్యులు మోతే శ్రీనివాస్ యాదవ్, స్థానిక బీజేపీ నాయకులు పరుష వేణు, ఏరువ వెంకటరమణ రమేష్ మంజుల్కర్, బాలరాజు, రంగా శ్రీనివాస్ గౌడ్, రమణారెడ్డి, నాగన్న, రాకేష్, నాగేందర్ రెడ్డి, ప్రవీణ్, జూల సందీప్,సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సోదరుడి జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాలు...

● ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ...



**కారేపల్లి, జనవరి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన భూక్య రాము మూడో వర్ధంతి సందర్భంగా సోదరుడి జ్ఞాపకార్థంగా లంబాడి సంస్కృతి పరిరక్షణ సంఘం మండల అధ్యక్షుడు భూక్య రాంకోటి తో పాటు కుటుంబ సభ్యులు శుక్రవారం మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ వైద్యశాలలో పాలు,రొట్టెలు, పండ్లు రోగులకు పంపిణీ చేశారు.తమ్ముడు వర్ధంతి సందర్భంగా రాంకోటి కుటుంబ సభ్యులు స్నేహితులు వైద్య సిబ్బందితో కలిసి ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందజేశారు. ఈ సందర్భంగా రా%శీ%కోటి మాట్లాడుతూ.. సోదరుడు రాము మృతి చెంది మూడు సంవత్సరాలు దాటిన అతని జ్ఞాపకాలు మమ్మల్ని మరిచిపోకుండా చేస్తున్నాయని ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా మారారని గుర్తు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం రాము వర్ధంతి రోజున తమ కుటుంబ సభ్యులు సమాజపరంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని శ్రేష్ట, హిమబిందు, హెచ్ వి పద్మ, రాంకోటి రాథోడ్, సెట్ రామ్, బన్సీలాల్, రాంబాబు, రవికుమార్, రాజ్ కుమార్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మినీ పాయింట్ ప్రారంభం



**ఇల్లందు,జనవరి 12(నినాదం న్యూస్):** పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద ఎస్బిఐ మినీ పాయింట్‌ను మినీ పాయింట్ ఇండియా ఏరియా మేనేజర్ కిషోర్ కుమార్,ఇల్లందు మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ప్రధాన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వినియోగదారులు ఎస్బిఐ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజలు మినీ పే పాయింట్ ద్వారానే ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని సూచించారు.

## జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

● జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సి ఎస్ ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశ్రమల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు సి ఎస్ ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీ ఆక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాలన్నారు. సి ఎస్ ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా కంపెనీ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాలలో వచ్చిన ప్రాఫిట్ సి ఎస్ ఆర్ కింద జిల్లాలో వెచ్చించిన నిధులకు సంబంధించి వివరాలు అందించాలని తెలిపారు. పరిశ్రమలు తమ నెట్ ప్రాఫిట్ లో రెండు శాతం సి ఎస్ ఆర్ కింద నిధులు ఇవ్వాల్సి ఉంటుందని, కంపెనీ వారీగా ఇప్పటివరకు ఎంత ఇచ్చారు ఇంకా ఎంత ఇవ్వాల్సి ఉందన్నది ప్రతి సంవత్సరం వారి వివరాల నివేదికను సిఎస్ఆర్ నోడల్ అధికారులు అందించాలని ఆమె సూచించారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతంలో ప్రజల అవసరాలను గుర్తించి ఆ మేరకు సౌకర్యాలను కల్పించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఆర్డిఓ, జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట బస్టాప్‌లో ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించే అదృష్టం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.భారత దేశాన్ని అన్నీ రంగాలలో ముందుకు తీసుకువెళ్లిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని, వెరీ కి హటావో నినాదంతో ప్రజల హృదయాలలో ఆమె చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు , పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు

● జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో యువజన దినోత్సవ భారీ ర్యాలీ...

● వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం...





**కారేపల్లి, జనవరి 12 (నినాదం న్యూస్):** స్వామి వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు మీటకోటి సింహాచలం మాట్లాడుతూ.. యువజనోత్సవాల ప్రముఖ్యతను వివరించారు. స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా అని 1863 జనవరి 12 న కలకత్తా లో జన్మించి, అమెరికా, షికాగో లో జరిగిన విశ్వమత సమ్మేళనంలో పాల్గొన్నారని అన్నారు. అన్ని నదులు సముద్రం లో కలసినట్లే అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, మానవ సమాజ శ్రేయస్సే ముఖ్యమని సూచించిన మహానుభావుడు స్వామి వివేకానందా అని తెలియజేశారు. స్వామి వివేకానంద ప్రధాన సూక్తి బలమే జీవనం -బలహీనత మరణం అని చెప్పారు అని తెలిపారు. స్వామి వివేకానంద సూక్తులు ను విద్యార్థులు, యువతి యువకులు ఆదర్శం గా తీసుకొని ఉజ్వల భవిష్యత్ ను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కళాశాల నుండి మొదలుకొని స్థానిక సినిమా హాల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ ను నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి, పూలు జల్లి స్వామి వారి సూక్తులు ను ఇంకోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు మోహన్, జయప్రకాశ్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్ధసారధి, రమ, లక్ష్మీనారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్ బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నామ పేదల పక్షపాతి : చిత్తారు సింహాద్రి యాదవ్

● వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామాను గెలిపించుకోవాలి

● నేలకొండపల్లిలో నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో పెద్దఎత్తున ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ



**పాలేరు, జనవరి 12(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం ఎంపీ నామ నాగేశ్వరరావు పేదలు,బడుగు, బలహీన వర్గాల, కార్మిక పక్షపాతి అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , పార్టీ కార్మిక విభాగం నాయకులు కాసాని నాగేశ్వరరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో శుక్రవారం నేలకొండపల్లి ఆటో అడ్డాలో ఆటో కార్మికులకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. నేలకొండపల్లి ఖమ్మం, నేలకొండపల్లి కూసుమంచి, నేలకొండపల్లి చెన్నారం ఆటో అడ్డా డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేసి, సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలంటే ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఎంతో ప్రేమ అని, అందుకే ఆయన తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రేమాభిమానాలు సంపాదించారని చెప్పారు. ఎంపీ గా , ట్రస్ట్ ద్వారా చేయని సేవలు లేవన్నారు. సేవకు ప్రతి రూపం ఎంపీ నామ అని అన్నారు. అడిగిన వెంటనే స్పందించే ప్రజా నాయకుడు ఎంపీ నామ అన్నారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన ఎంపీ నామను కడుపులో పెట్టుకొని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పార్టీలకతీతంగా సేవలందిస్తున్న ఎంపీ నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తూ ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్న ఎంపీ నామను మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీటీసీ శీలం వెంకట లక్ష్మీ , బీఆర్ఎస్ నాయకులు తన్నీరు రవి, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, నేలకొండపల్లి వార్డు సభ్యులు కొండా కనకప్రసాద్, గొలుసు రవి, స్థానిక ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు పులిపాటి వెంకన్న , నేలకొండపల్లి ఖమ్మం ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు తోడేటి ఉపేందర్ బల్లి వెంకన్న , బల్లి వీరయ్య, ఉప్పల నాగయ్య, మందడి రామకృష్ణ, పూసపాటి అశోక్, నేలకొండపల్లి కూసుమంచి, నేలకొండపల్లి చెన్నారం ఆటో అడ్డా యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

● జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి , జనవరి 12 (నినాదం న్యూస్):** ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపల్స్ తో ఓటర్ నమోదు, స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కొత్తగా అర్హత గల వారిని ఓటరుగా నమోదు చేయించాలని, షిఫ్టింగ్ అయినవారిని ఫారం 8 ద్వారా దరఖాస్తు చేయించాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో ఈనెల 22 వరకు కొత్త ఓటర్ నమోదు, మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులు తుది ఓటరు జాబితాలో వచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అన్ని విద్యాసంస్థలలో పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమం చేయాలని,విద్యార్థులు అందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఓటు హక్కు, ఓటు వినియోగంపై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఉద్యోగులు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, అన్ని పరిశ్రమలలో ఓటర్ అవేర్నెస్ ఫోరమ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో ఎన్నికలకు సంబంధించి అవగాహన ఉన్న ఉద్యోగిని నోడల్ అధికారిగా ఏర్పాటు చేసి ఉద్యోగులు, కార్మికులకు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు. అన్ని కళాశాలలు, విద్యాసంస్థలలో ఎలక్ట్రోరల్ లిట్రసి క్లబ్ ను ఏర్పాటు చేసి, స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులందరూ వంద శాతం ఓటరుగా నమోదు కావడంతోపాటు, ఓటు వేస్తున్నారా లేదా అన్నది చూడాలన్నారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఓటు మన హక్కు అన్న స్టికర్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్, డిఆర్ఓ నగేష్, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతం



**కారేపల్లి, జనవరి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం యందు శుక్రవారం శ్రీమంతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేటు కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బి కృష్ణవేణికి ఘనంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రాధ మాట్లాడుతూ.. గర్భిణి స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు. రక్తహీనత లేకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ కు వచ్చి ఒక పూట భోజనం చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ఒక పూట భోజనం లో పాలు, గుడ్డు, పౌష్టిక ఆహారంతో కలిగిన భోజనం చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి నెల ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లుల ఆరోగ్య రక్షణ కోసం, చంటి పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాయని, అర్హులైన ప్రతిఒక్కరూ అంగన్వాడి సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని మహిళలకు, గర్భిణీలకు, చంటి పిల్లల తల్లులకు, చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ భూక్య కల్పన, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, నాగమణి, మహిళలు, సెక్రటరీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల పంపిణీ







**మల్కాజిగిరి, జనవరి 12(నినాదం న్యూస్):** అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతలను మల్కాజిగిరి ఏసీపీ చంద్రశేఖర్, మల్కాజిగిరి ఎస్ హెచ్ ఒ జగన్నాథ్ లను శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి అందజేశారు. 22వ తేదీన అయోధ్యలో జరిగే శ్రీరామ మందిరం లో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మల్కాజిగిరి పరిధిలో అనేకమంది ప్రజలు ఆధ్వర్యంలో దేవాలయాలు, కమ్యూనిటీ హాల్స్ వద్ద స్క్రీన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కళ్యాణాలు జరగడం, ప్రసాద వితరణ జరగడం లాంటి అనేక కార్యక్రమాలు జరుగుతాయని, వాటికి సంబంధించి పోలీస్ శాఖ సహకరించాలని, జిహెచ్ఎంసి, ట్రాఫిక్ తదితర శాఖలతో అవసరమైతే సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాంబాబు, దేవదాస్, సుబ్రమణ్యం, మల్లికార్జున్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ కేసులు ఎత్తివేయాలి : సిపిఎం



**ఇల్లందు,జనవరి 12(నినాదం న్యూస్):** గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసులు తక్షణమే ఎత్తివేయాలని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ..మండల పరిధిలోని రాజీవ్ నగర్,రాజయ్య నగర్ దేవులపల్లి యాకయ్య నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా గిరిజనులు,నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న క్రమంలో బడా బాబులు కబ్జాదారులు ఆ భూములను కాజేయాలని అధికారులతో కుమ్మక్కై కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఒకవైపు సింగరేణి,మరోవైపు రెవెన్యూ శాఖ చివరికి ఫారెస్ట్ అధికారులు తమపై కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని ఈ నిర్బంధాలకు ఎట్టి పరిస్థితుల్లో భయపడే లేదని హెచ్చరించారు. తక్షణమే అటవీశాఖ అధికారులు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ముందుగా గోవింద్ సెంటర్ నుండి ఫారెస్ట్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసి అటవీ శాఖ డివిజనల్ అధికారి వెంకన్నకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఆలేటి కిరణ్,తాళ్లూరి కృష్ణ,మోహన్,రాందాస్, వీరభద్రం,హుస్సేన్, వైకుంఠం,సంతోష్, కోటమ్మ,సుజాత, రాణి,వెంకన్న,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకులు స్వామీ వివేకానంద

● ఎమ్మెల్యే చింత ప్రభాకర్

● ఆత్మకూర్‌లో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ



**సదాశివపేట జనవరి 12(నినాదం న్యూస్):** సదాశివపేట మండలం ఆత్మకూర్ లో స్థానిక వివేకానంద యూత్ అసోసియషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం చేపట్టిన స్వామి విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి శాసనసభ సభ్యులు చింతా ప్రభాకర్ ,విగ్రహ దాత డి.సి.సి.బి వైస్ ఛైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తి దాయకులు, మార్గదర్శకులు స్వామీ వివేకానంద అని ,వివేకానందుని జీవితం తాను సూచించిన మార్గం ప్రతిదీ దేశ సైతం కోసమేనని అన్నారు. స్వామి వివేకానంద బోధనలు నేటికీ యువతలో దేశభక్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా స్వామి వివేకానంద బోధనల పట్ల ఆకర్షితులయ్యారని అన్నారు. స్వామి వివేకానంద అంటే పేరు కాదని, ఈ దేశ ఆధ్యాత్మికత, యువతలోని ఆత్మస్థైర్యాన్ని వెలిగే తీసే ఒక మార్గం అని అన్నారు. పట్నం మాణిక్యం మాట్లాడుతూ యువకులు వివేకాన్ని స్ఫూర్తితో విగ్రహ ప్రతిష్టాపన చేయడం ఆనందదాయకం అన్నారు. దేశ భవిష్యత్తు వివేకుడు కలలుగన్న భారతం మన యువకుల చేతుల్లోనే ఉంది అన్నారు. కావున సమాజ నిర్మాణ కార్యక్రమంలో యువత పాత్ర అధికంగా ఉండాలని అన్నారు. భవిష్యత్తులో దేశం మరిన్ని సవాళ్లు ఎదుర్కొనే సూచనలు ఉన్నందున యువజన ఉత్తేజం జరగవలసి ఉందన్నారు. పాలకులు, పాలితులు దేశయోగ క్షేమమే ప్రథమమని భావించాలని అన్నారు. హిందూ ధర్మం ప్రపంచానికి దారి చూపే వెలుగు దివ్వే అని దానినే స్వామీజీ ప్రపంచవ్యాప్తంగా చెప్పారని తెలిపారు. విద్యార్థులు తమ చదువుతోపాటు దేశం పట్ల అవగాహన కలిగి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, బిఎస్ఆర్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు శివ రాజు పాటిల్,స్థానిక గ్రామ సర్పంచ్ ఇందూరి గంగన్న, ఎంపీటీసీ సత్యనారాయణ యాదవ్, రైతుబంధు మండల అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సంగమేశ్వర్, వివేకానందు యూత్ అసోసియేషన్ సభ్యులు చిరంజీ పవన్ కుమార్ ,గందె రాజు, రాపోలు రమేష్ ,బసవలింగం, చరణ్ సింగ్ , ఏదుల బస్వరాజ్, శివకుమార్ ,గ్రామంలోని వివిధ యువజన సంఘాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అంతా కలిసి సుమారు 500 పైన విద్యార్థులు ,యువజనలు పాల్గొన్నారు .అన్ని పార్టీల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :**
నడికూడ మండల కేంద్రానికి చెందిన జంగిలి సారమ్మ అనారోగ్యంతో మృతి చెందగా. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించ పార్థివదేహానికి నివాళులర్పించి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అనంతరం అనారోగ్య కారణాల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు .

## శారద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు



**పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :**
పరకాల పట్టణ కేంద్రంలోని పేరు ప్రఖ్యాతిగాంచిన శారదా విశ్వవిద్యాలయంలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినిలు వేసిన రంగు రంగుల రంగవళ్ళులు ఆకాశంలోని ఇంద్రధనుస్సును తలపించాయి. గొబ్బెమ్మా, భోగిమంటలు, పిల్లల కోలాటాలు సందడి చేశాయి. పిల్లల హరిదాను వేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రకరకాల దేవతామూర్తులతో బొమ్మల కొలువు, దివి నుండి భువికి దిగివచ్చిన దేవతామూర్తుల్లా కనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్క సత్యనారాయణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎ. సుజని, యన్ నిరోశ, యన్. భార్గవి, సి. హెచ్. రజని, యం. రజిత, యం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు పటిష్ట బందోబస్తు.. సీఐ మల్లేష్



**పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :**
దామెర మండలం కోయిల్వాయి గ్రామ శివారులో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని 15 వ తేదీ రాత్రి నుంచి 17 వ తేదీ వరకు నిర్వహించే చెన్నకేశవ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పరకాల రూరల్ సీఐ మల్లేష్ తెలిపారు. శుక్రవారం జాతర జరిగే గుట్ట వద్ద ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా చెక్ పోస్ట్, బండ్లు తిరిగే ప్రదేశం, దుకాణాల ఏర్పాటు తదితర అంశాలపై స్థానిక సర్పంచి సత్యనారాయణ రెడ్డి, ఎస్సై కొంక అశోక్ తో కలిసి చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతర వద్ద తమ సిబ్బందితో బందోబస్తు చేయనున్నామని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. జాతర వద్ద మద్యం అమ్మకాలు నిషేధమని అన్నారు. జాతరకు సమీపంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. గత జాతర లో రాజకీయ ప్రభ బండ్లను నిషేధించినట్లు గానే ఈ జాతర కు నిషేదించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్, సర్పంచి సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ జన్ను విద్యాసాగర్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారు జాతిపిత పై జర జాలి చూపించండయ్యా...! రెండు చేతులు విరిగి ఉన్న గాంధీజీ విగ్రహం..!

**పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :**



పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఘోర అవమానం జరుగుచున్నది. రెండు చేతులు విరిగిపోయి మరియు విగ్రహం శిథిలా వ్యవస్థలో ఉండి ఏళ్ల తరబడి గడుస్తున్న ఆనాటి నుండి నేటి వరకు ఏ పాలకులు జాతిపితను పట్టించుకున్న పాపనా పోలేదు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేక పోయినా రాష్ట్రంలో పదేళ్ల తర్వాత ఇప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం జాతిపిత పై జాలి చూపించి శిథిల వ్యవస్థలో ఉన్న విగ్రహాన్ని బాగు చేయించి గాంధీజీ విగ్రహం పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తే గాంధీజీ కలలుగన్న రాజ్యాంగ నిలుస్తుంది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి శిథిల వ్యవస్థలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం పై జాలి చూపించి పట్టణ నడిబొడ్డున గాంధీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అప్పుడే గాంధీజీ అడుగుజాడల్లో నడిచిన వారం అవుతామని పలువురు సీనియర్ విశ్లేషకులు వాపోతున్నారు. .

## కాకతీయ విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 12 ( నినాదం న్యూస్):**



గురువారం ప్రకటించిన ప్రతిష్టాత్మక డాక్టర్ ఏఎస్ రావు సైన్స్ అవార్డ్స్ కౌన్సిల్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో కాకతీయ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. బాణాల ఆకాష్ పదవ తరగతి, గౌరిశెట్టి రామ్ సాయి తొమ్మిదో తరగతి చెందిన విద్యార్థులు సెకండ్ లెవెల్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపల్ గాలి రమేష్, డైరెక్టర్ జి వి, అధ్యాపక బృందం అభినందించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**-కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**కాటారం జనవరి 12 నినాదం న్యూస్ :** జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఓ.సి. సమావేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలీస్, రెవెన్యూ, సింగరేణి అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని, అర్బన్ తహశిల్దార్ ను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన శకటలాలు స్టాళ్లను, ఫోటో ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ది సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చే ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, మున్సిపాల్ అధికారులను ఆదేశించారు. కరోనా దృష్యా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ప్రతి ఒక్కరికి థర్మల్ స్క్రీనింగ్ చేయాలని, చేతులను శానిటైజ్ చేసుకొనుటకు శానిటైజర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు మాస్కు ధరించేలా మాస్కులను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం పెంపోందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఎన్.సి.సి వారి పరేడ్ అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రసంశ పత్రాలను ప్రధానం చేయుటకు ఇంత వరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించిన అర్హులైన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 20 లోగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ నరేష్ నాయక్ , అర్. డి . ఓ . రమాదేవి, ఏ.ఓ.మహేష్ బాబు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

- డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్



**పరకాల జనవరి 12 (నినాదం న్యూస్) :**
భారతదేశ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మించిన జనవరి 12న భారతీయులు ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని. దేశ నిర్మాణానికి మూల స్తంభంలాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారని అన్నారు. భారతదేశ యువతలో స్వామి వివేకానంద పలుకులు ఎన్నటికీ స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి. 'మీరు బలహీనులమని భావిస్తే బలహీనులే అవుతారు. బలీయ శక్తులమని భావిస్తే బలీయ శక్తులుగానే ఎదుగుతారు. నిరంతర కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగండి' అంటూ ఆయన ఆయన ఇచ్చిన స్ఫూర్తి మాటలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన ఆశయాలను, ఆయన చరిత్రను ప్రతి ఒక్క యువత పూర్తిగా అవగాహన చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొజ్జపెల్లి సుభాస్, ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, కౌన్సిలర్ బేజ్జంకి పూర్ణచారి, గాజుల సంపత్ కుమార్ ,గాజుల నిరంజన్ ఉపాధ్యక్షులు బాసాని సోమరాజ్ , ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి ,మాజీ చైర్మెన్ మార్త రాజభద్రయ్య ,మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కాటారం జనవరి 12, నినాదం న్యూస్ :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ మహముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు రత్నం సుభద్ర, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు శ్రీమతి లింగమల్ల శారద మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు నీతీ ఆయోగ్ జిల్లా టీం లీడర్ సారాకౌషల్, సర్పంచ్ లు, యంపీటీసీలు, మండల వ్యవసాయ శాఖ అధికారి కే సతీష్, ఏపియం రామకృష్ణ తదితరులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ గౌరవ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి అన్నారు.జడ్పీటీసీ మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకుని చెడు మార్గం వైపు పోకుండా చూడాలని సూచించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద కడు పేద కుటుంబంలో పుట్టి తన తెలివి తేటలతో ప్రపంచ వ్యాప్తంగా యువతకు మార్గ దర్శకుడు అయ్యాడని నేటి యువత కూడా వారి అడుగు జాడలలో నడిచి వారి కుటుంబానికి మరియు ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాలని అన్నారు.నీతీ ఆయోగ్ టీం లీడర్ సారాకౌషల్ ఆస్పిరేషనర్ బ్లాక్ ప్రోగ్రాం ద్వారా వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు యంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు యువత పాలగొన్నారు.

# ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులు నూతన విధానం రద్దు చేయాలి

- బిజెపి ప్రభుత్వం గ్రామీణ పేదలను ఉపాధి పనుల నుండి దూరం చేసింది, కొత్త విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్




**కేసముద్రం, జనవరి 12 (నినాదం న్యూస్):**
శుక్రవారంకేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నీరుటి జలంధర్ అధ్యక్షతన జరిగింది. వ్యాకాస జిల్లా నాయకులు కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఉపాధి హామీ పనులలో ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులు నూతన విధానం తీసుకొచ్చిందని ఇట్టి విధానంవల్ల 9 కోట్ల గ్రామీణ పేదల జాబు కార్డును తొలగించిందని ఈ నూతన విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కుర్ర మహేష్ డిమాండ్ చేసినారు. బిజెపి మోడీ గవర్నమెంట్ ఏ పౌర సంఘాలతో చర్చించి నూతన విధానం తీసుకొచ్చిందని ప్రశ్నించారు. మోడీ ఈ కొత్త విధానం గత ఏడాది ఆగస్టు 2023 నుండి అమల్లోకి తెచ్చింది అన్నారు. అనంతరం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత లబ్ది పొంది డిసెంబరు 2023, 31వరకు కొనసాగించి, జనవరి1 నుంచి అమల్లోకి తెచ్చి పేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఉపాధిలో నూతన పాలసీని రద్దు చేయాలని ఢిల్లీలో జంతర్ మంతర్లో నెలలపాటు గ్రామీణ పేదల సంఘాలు పౌర సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ధర్నాలు ఆందోళన పోరాటాలు నిర్వహించారు. అన్నారు. గత 4 సం"రాల నుంచి జాబ్ కార్డు కు ఆధార్ కార్డు అనుసంధానం లేదని ఏట కోట్ల మందిని తొలగించిందన్నారు. ఒకపక్క బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను విభజిస్తూ ఉపాధి హామీనిధులను ఏట బడ్జెట్లో కోత పెడుత%శీ%దన్నారు. బిజెపి ప్రభుత్వం ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా, డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించకుండా, నల్లధనాన్ని తేకుండా దేశ ప్రజల ఎకౌంట్లో వెయ్యకుండా జీఎస్టీ పెద్ద నోట్ల రద్దు తో దేశాన్ని అస్థిరపరిచిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, సూరారెడ్డి దొంతర పోయిన సరిత, పొన్నాల జ్యోతి, ఉప్పలయ్య, యాకయ్య పాల్గొన్నారు...

# గోపాలపురం గుడిసెల కూల్చివేత అప్రజాస్వామికం

- గుడిసెవాసులకు పట్టాలిచ్చి, పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె నాగరాజుకి సిపిఎం వినతి



**వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):**
వర్ధన్నపేట నియోజవర్గ ఎమ్మెల్యే,మాజి ఐపిఎస్ అధికారి కె నాగరాజు కి సిపిఎం హన్మకొండ జిల్లా ప్రతినిధి బృందం సుబేదారిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గోపాలపురం చెరువుశిఖంలో 2 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలపై జనవరి 10న అర్ధరాత్రి పోలీసు బాలగంతో, అధికార యంత్రాంగం బుల్డోజర్లు, ప్రొక్లైనర్ల తో గుడిసెలను కూల్చివేస్తు పేదలని భయాభ్రాంతులకు గురిచేసి విధ్వంసాన్ని సృష్టించడాన్ని వారి దృష్టికి తీసుకొచ్చారు. గోపాలపురం చెరువు శిఖం భూమిని కన్వర్షన్ చేసి గుడిసెలను వేసుకున్న పేదలకు వ్యక్తిగత పట్టాలిచ్చి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని, సిపిఎం ప్రతినిధి బృ%శీ%దం కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య, టి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి రాములు, మంద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేది సంక్రాంతి పండుగ

**-భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):**
సమాజాభివృద్ధిలో మహిళా శక్తి భాగస్వామ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని వీరిలో సహజంగా ప్రతిభ దాగి ఉంటుందని మహిళలకు అవకాశం కల్పించినప్పుడు దానిని వారు నిరూపించుకుంటారని సంక్రాంతి పండుగ సందర్భంగా జరుగుతున్న ముగ్గుల పోటీలలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలైన మహిళలను భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అభినందించారు.శుక్రవారం కాజీపేట మండలం ఏ ఆర్ ఆర్ నగర్ లో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్న నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు మతసామరస్యానికి, మహిళా శక్తిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, శాంతి సామరస్యతలకు దిక్సూచిగా, నిలుస్తాయని నేదునూరి జ్యోతి అన్నారు. నైపుణ్యము తెలివితేటలు ప్రతిభ ఏ ఒక్కరి సొంతం కాదని సాధనతో మంచి లక్ష్యాన్ని పెట్టుకొని చేస్తున్న పనిలో విజేతలుగా నిలవాలని తెలిపారు.ఏది తనంతట తానై రాదని సాధించి శోధించాలని, శ్రీశ్రీ చెప్పారని దానిని మన నిత్యజీవితంలో అన్వయించుకోవడం ద్వారా విజయమంటే ఒక ప్రయాణం లాంటిది తప్ప, గమ్యం కాదని ఓటమి నుంచి నేర్చుకొని విజయం వైపు ప్రయాణం చేయాలని అన్నారు.భారతీయ సంస్కృతి సంప్రదాయా లు సంక్రాంతి పండుగ విశిష్టత అన్నారు.ఇంటిల్లిపాది పిండి వంటలతోటి ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. పోటీలలో నిలిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమల్ల దీన, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ శంకర్, ధర్మసాగర్ మండల సిపిఐ కార్యదర్శి కొట్టేపాక వెంకటేష్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ్లోజు రాజమణి, వెన్నెల, ప్రతిభ, ఎస్ పద్మ, బి ఉష, లావణ్య, వనజ, మౌనిక సన, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహించరాదు



**చింతపల్లి, జనవరి 12 (నినాదం న్యూస్):**
తల్లిదండ్రులు బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని అంగన్వాడీ సూపర్వైజర్ సుగుణ కోరారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న నాల్గవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్ష చూపడం నేరమని,లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోరాదని సూచించారు. రక్త హీనత నివారణకు గర్భిణీ స్త్రీలు పోషకహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు పోయడంతో కేంద్రంలో భోగి పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో అంగన్వాడి ఉపాధ్యాయురాలు వనం పద్మావతి, హెల్పర్ పుల్లమ, తల్లులు, కిషోర్ బాలికలు, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రజా ఉద్యమంలా మారాలి: కళాశాల వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):**
రోడ్డు భద్రత ప్రజా ఉద్యమంగా మారాలని ఎస్వీ డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ కే రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల ఎన్ సి సి విద్యార్థులు 31 బెటాలియన్ నాయక్ సుబేదార్ జగన్నాథం, కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశులు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కుమార్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్ , ఎన్ సి సి కోఆర్డినేటర్ వడ్డానం శ్రీనివాస్ తో కలిసి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... మన దైనందిన జీవితంలో రోడ్డు భద్రత ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. రహదారుల భద్రతను మెరుగుపరచడానికి ట్రాఫిక్ నియమ నిబంధనలను తెలుసుకోవడానికి ఈ అవగాహన ర్యాలీ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. మానవ తప్పి దాలతో తొంబై శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు భద్రత అందరి బాధ్యతని గుర్తు చేశారు. అదేవిధంగా స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా కళాశాలలోని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# పెబ్బేరు అభివృద్ధి చేసేందుకు పనిచేస్తాం: వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 12(నినాదం న్యూస్).** పెబ్బేరును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘం కమీ షనర్ ఆదిశేషు ఆధ్వర్యంలో కౌన్సిలర్ల అత్యవసర సమావేశం నిర్వహించరు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లు ముఖ్య అతిథిలుగా హాజం య్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాదానికి దారి తీసిన 30 ఎకరాలభూమి సమస్యను పరిష్క రించేందుకు చర్యలు తీసుకుని, సంతకు కేటా యించేందుకు కృషి చేస్తానని చెప్పారు. 2వ వార్డ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కాల్వపైపుల కంచె నిర్మాణం చేసేందుకు ఆదేశాలు జారి చేస్తానని చెప్పారు. మూడవ వార్డులో విలేకరుల భవనాల వద్ద మురుగు కాలువ ,రోడ్డు నిర్మాణం వంటి అభి వృద్ధి పనులకు రూపకల్పన చేస్తానని చెప్పారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణం ఏర్పాటు చేయించేందుకు అధికా రులకు ఆదేశాలు జారి చేస్తానని చెప్పారు. పెబ్బేరు గ్రామ సంత టెండర్లు ముందుగానే వేయాలని, గ్రామాలలో 250 విద్యుత్ స్థంభాలు వేయించేందుకు ఆ శాఖ అధికారులకు ఆదేశాలు జారి చేస్తానని చెప్పారు.బాలాజీ నగర్ వెంచర్ యందు రోడ్లు తగ్గించి వేయుచున్నారని తెలిపినారు పదో వార్డ్ కౌన్సిలర్ అంగన్వాడి బిల్డింగ్ అవసరం ఉన్నదని చెప్పగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పిస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ పెబ్బేరు పురపాలక సంఘం వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ ఉన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ధర్మారం జనవరి 12 (నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎలగందుల రాజేశం కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుం బాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు మృతుడి సోదరులైన ఎలగం దుల భూమయ్య ఎలగందుల అశోక్‌కు,మనోధైర్యాన్ని నింపాడు. ఈశ్వర్ వెంట స్థానికసర్పంచ్ పుష్కూరి జితేందర్రావు ఆవుల శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్**





**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్).** ఆసుపత్రిలో మెరుగైన సేవలుఅందిస్తున్న వైద్యులను అభినందిం చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా బాలింతలను అడిగి తెలుసుకున్నారు అనంతరం రోగులకు అందిస్తున్న భోజనం పై ఆరా తీశారు అదేవిధంగా ఆస్పత్రి ఆవరణలో



క్రిటికల్ కేర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతవంతంగా పనులు జరపాలని నాణ్యతవంతమైన సిమెంట్ సీకులు ఉపయోగించాలని కలెక్టర్ కాం ట్రాక్టర్ సూచించారు టీ హబ్లో జరుగు తున్న టెస్టుల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ రవిశంకర్ ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య హెచ్ ఓ డి కిరణ్మై అరుణ కుమారి, పిడిఆర్టిహెచ్ఓడి చంద్రమోహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయికి ఎంపికైనా క్షత్రియ విద్యార్థులు



**ఆర్మూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** ఆర్మూర్ విజయ్ స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటిల్లో క్షత్రియ పాఠశాల చేపూర్ 7 గురు విద్యార్థులు ప్రభంజనం సృష్టించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహ స్వామి ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 14 నుండి కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే అర్హత పొందినారని పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులు నమ్రత, ప్రీతిక, హరిణి, శ్రీనిధి, లితిక్ష, హరిణి, శృతిక, లను అభినందనలను తెలియజేసారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.ఇ.టిలు సాయినాథ్, అనూష, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయాలు కొనసాగిద్దాం

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**





**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 12(నినాదం న్యూస్).** స్వామి వివేకానంద ఆశయాలు కొనసాగిద్దామని ఆయన భారతీయులందరికి ఆదర్శంగా నిలిచాడని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా హిందూ వాహిని ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహనికి.జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్) తో కలసి ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవం ణలోని స్వామి వివేకానంద విగ్రహనికి వారుపూలమాలలేసి ఘనంగానివాళు లు.అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సాహోసపే తంగా ఉండాలని తెలిపారు. నా సొంతం అనే భావన కాకుండా మనం అనే కలిగి ఉండాలని అన్నారు. ప్రజల కోసం మంచి చేయాలనే లక్ష్యము చేసుకొని మార్గదర్శ కులుగా ముందుకు సాగాలని చెప్పారు. నేటి యువతే భావి భారత సంపదగా ఉండాలనే నేడు నేషనల్ యూత్ డేగా వేడుకలు జరుపుకో వడం అభినంద నీమని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకు దిశ, దశ నిర్దేశం చేసిన స్వామి వివేకానంద చిరస్మరణీయునిగా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశ అభివృద్ధికి యువతీ, యువకులు.కృషిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ జిల్లా పరిషత్తు చైర్మన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కార్యక్రమంలో హిందూ వాహిని ఆర్గనైజేషన్ వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, గద్వాల జిల్లాల విభాగ్ కన్వీనర్ అభిలాష్, వనపర్తి జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, మహిళ విభాగం కన్వీనర్ మమత కార్యకర్తలు నంద, హర్ష, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షులు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కంపెనీ అధ్యక్షులు సత్యప్రతాప్ శర్మ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షులు ఇరువురు కాసిపేట మండల అభివృద్ధి కోసం,అదేవిధంగా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల శ్రేయస్సు కొరకు కలిసి పనిచేసి ముందుకు పోవాలని చర్చించుకున్నట్లు తెలిపారు.

# పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించాలి

- **సూర్యచంద్రులు ఉన్నన్ని రోజులు మహనీయులు మనతోటే ఉంటారు**
- **80 మంది ఉత్తమ మహిళ ఉద్యోగులకు పురస్కారాలు అందజేత..**
- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) :** పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించి వారి విగ్రహాలను పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలేను మహిళలు మహిళ లోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో బీసీ టిన్యూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 80 మంది ఉత్తమ ఉపాధ్యాయుని, ఉత్తమ ఉద్యోగిని పురస్కారాలు – 2024 మహిళా ఉపాధ్యాయ, ఉద్యోగ సన్మాన సభ బీసీ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మాడ వేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి అర్ గోపాల కృష్ణ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, విశిష్ట అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర మేయర్ నీతు కిరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయుని ఉత్తమ ఉద్యో గిని పురస్కారాలు 80 మందికి అందజేయడం అభినందనీయం అన్నారు. ఇంత పెద్ద కార్యాన్ని తమ భుజస్కందాలపై వేసుకొని విజయవంతం చేసిన ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాలకృష్ణ ను అభినందిస్తున్నామన్నారు. మహిళలు ఎక్కువగా చదువుకొని అక్షరాలను ఆయుధాలుగా చేసుకోవాలని తెలియచెప్పిన మహానుభావులు జ్యోతిబాపూలే అన్నారు. మహిళలకు చదువు అత్యవసరమని మహిళలు చదువుకుంటే ఇంటితోపాటు సమాజం బాగుపడుతుందని నమ్మిన గొప్ప మహనీయులు అన్నారు. మహిళల చదువు గురించి ఆనాటి ఆలోచించి సావిత్రిబాయి పూలే ను చదివించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పూలే దంపతులకు భారతరత్న అవార్డును ప్రకటించి వారి విగ్రహాలను పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని గుర్తు చేశారు. అవార్డుల వల్ల బాధ్యత ఎంతో పెరుగుతుంది అన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ విఠల్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఆనాడే సావిత్రిబాయి పూలే రుజువు చేసిందని అన్నారు. జ్యోతిబాపూలే మహిళల చదువు ఎంతో ముఖ్యమని గ్రహించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలేను చదివించడం గొప్ప విషయం అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ మహిళలే మహారాణులని, మహిళలు చదువుకుంటే ఆ ఇంటి తో పాటు సమాజం బాగుపడుతుందని అన్నారు. ఇంత మంది ఉపాధ్యాయులు ఈరోజు ఇంత మంది మహిళలు, ఉద్యోగాలు సాధించి ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారంటే అందుకు సావిత్రి బాయి పూలే కారణం అన్నారు. ఒక మహిళగా మేము కూడా రాజకీయంగా ఎదుగుతు న్నామంటే, రాణిస్తున్నామంటే వారి అడుగు జాడల్లో నడవడం, సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకుంటున్నా మన్నారు. బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లా డుతూ ప్రతి సంవత్సరం సావిత్రిబాయి పూలే జయంతి సంద ర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుని ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందజేస్తామని ఈసారి కూడా 80 మంది ఉత్తమ సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. బిసిటియు సంఘం మహిళా అభ్యున్నతి కోసం, మహిళా ఉద్యో గుల కోసం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. మహిళలకు ఉద్యోగులకు పురస్కారాలు అందజేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి విద్యావంతుల వేదిక ఎం. మారయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బీసీ ఉపాధ్యాయ సంఘం సుంకర శ్రీనివాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్సా ఆంజనేయులు, మేడిదల ప్రవీణ్ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘం నారాయణరెడ్డి, బీసీ ఉపాధ్యాయ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాష్ట్ర గౌరవ సలహాదారులు రమణస్వామి, కొత్తూరు రమేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏ మోహన్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి రాజు పాల్గొన్నారు.

## హ్యాండ్బాల్ పోటీలకు నారాయణ విద్యార్థినులు ఎంపిక



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) :** నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతికి చెందిన శ్రీశ్రుత, శృతికా అనే ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికయ్యా రని పీఈటీ రజిత, మోహన్ లు తెలిపారు. ఈనెల 15 నుంచి ఆసిఫాబాద్ లో జరిగే హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. క్రీడాకారులను జీఎం గోపాల్ రెడ్డి , ఏజీఎం శివాజీ పటేల్, ప్రధానోపాధ్యా యులు రాజని కుమారి, ఉపాధ్యాయులు అభినం దించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) :** మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పి సంవత్సరాలు గడిచినా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం వాటి కార్మిక వర్గ వ్యతిరేక దోపిడి స్వభావాన్ని తెలియజేస్తుందని విమర్శించారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వాహనాలకు వాడే డీజిల్ కొందరు అధికారుల లబ్ది పొందేందుకు ఒకటి రెండు పెట్రోల్ బంక్ ల్లోనే డీజిల్ కొంటున్నారని ఆరోపించారు. నగరంలో నాలుగు ప్రాంతాల నుండి టెండర్ ప్రక్రియ ద్వారా పెట్రోల్ బంక్ లను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.వాహనాల రిపేర్ లలో అధిక బిల్లుల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక నష్టం చేస్తున్నారని డీజిల్, వాహనాల రిపేర్ లపై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారి నుండి సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్దిరాములు,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, నగర అధ్యక్షులు కె.రాహుల్, కార్యదర్శి గంగ శంకర్, డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు , మోహన్ గౌడ్ నాయకులు హరీష్,జి.యాదయ్య, సహదేవ్, మురళి, రిజ్వాన్ వసంత్,శ్రీశైలం, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం ప్రతీ గడపకు చెరవేస్తాం

**ఎమ్మెల్యే విజయరమణ రావు..**



**పెద్దపల్లి, జనవరి 12: (నినాదం న్యూస్):** సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు ప్రతి ఇంటికి చేరవేస్తామని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పూర్తయి ఆన్లైన్ చివరి దశలో ఉందని ఆన్లైన్ చేసిన అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 41 మంది లబ్ధిదారులకు 41 లక్షల 4 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఎంపీపీ రేణుక, తహసీల్దార్ అధికారులు కాంగ్రెస్ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు నాయకులు, లబ్దిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లాయువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడాశాఖాధికారి బొబ్బిలి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన ఉత్సవం పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో ఘనంగా యువ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్,ఎస్సి కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్,జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు యువత అన్ని రంగాలలో ముందుం డాలని పిలుపునిచ్చారు.నేటి యువతీ యువకులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని సూచించార.ఈ సందర్భంగా 20యువజన సంఘాలకు చెందిన యువకులకు రక్తదాన కార్యక్రమాలు,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వారికి శాలువాలు మేమోంటోలు,సర్టిఫికెట్ లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిన్నారి అకిరా జాను చేసిన నృత్యం అందరిని ఆకట్టుకుంది.

## కోళ్ళ పందెం రాయల అరెస్టు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** పందెం కోళ్ళతో పందెం కాయడానికి వెళు న్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కన్నెపల్లి ఎస్ఐ నరేష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం కన్నెపల్లి సబ్ స్టేషన్ వద్ద ఒక ఆటోలోని 4వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారివద్ద 2పందెం కోళ్ళు,3650రూపాయలు దొరికాయని ఎస్ఐ తెలి పారు. వారిని విచారించగా వేమనపల్లి మండలంలోని సూరారంలో కోడి పందాలు ఆడటానికి వెళ్తున్నామని ఒప్పుకున్నారని ఎస్ఐ తెలిపారు.వారి వద్దనుండి 2కోళ్ళు,3650రూపాయలు,4 సెల్ ఫోన్ లు,టిఎస్ 02యుసి5385 నంబర్ గల ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.వారు మరోసారి ఇలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండడానికి తాహసిల్దార్ ముందు బంది చేసినట్లు ఆయన తెలిపారు.పట్టుబడిన వారిలో సోమిషెట్టి కోటేష్,పెద్దపల్లి కొటేష్,డోల్కి సాయికృష్ణ,పూదరి ఆకాష్ లు ఉన్నారని ఆయన తెలిపారు.

# నేటి యువత వివేకాందను స్ఫూర్తితో పనిచేయాలి

- స్వామి వివేకానందుడి సేవలు చిరస్మరణీయం
- వివేకానందకు ఘన నివాళి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్ ):** జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈరోజు స్వామి వివేకానందకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఉదయం శివ థియేటర్ సమీపంలోని చౌరస్తావద్ద జరిగిన కార్యకమంలో పాల్గొన్న బండి సంజయ్ యువతీ యువకులకు యువ సేవా పురస్కార్ అవార్డులను అందజేశారు. ఆ తరువాత ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న నెహ్రూ యువజన కేంద్రం కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదే సమయంలో మహారాష్ట్రలోని నాసిక్ నుండి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేషనల్ యూత్ ఫెస్టివల్ ను ఉద్దేశించి ప్రసంగిస్తుండటంతో బండి సంజయ్ చాలా సేపు మోదీ ప్రసంగాన్ని తిలకించారు. అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియారు. స్వామి వివేకానంద స్పూర్తితో నేటి యువత అన్ని రంగాల్లో అభివృద్ధి పథంల పయనించాలని కోరారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తున్న నేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని చెప్పారు. ఏడాదిలో 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఘనత మోదీదేనన్నారు. నీ వెనుకాల ఏముంది ముందేముంది అనేది నీకు అనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం. అట్లాగే విజయం కలిగిందని విర్రవీగడం. అపజయం కలిగిందని నిరాశపడటం మానుకోవాలి. ఎందుకంటే విజయమే అంతం కాదు, అపజయమే తుది మెట్టు కాదని గుర్తుంచుకోవాలి. ఏ పరిస్థితులలో ఉన్నా మనకర్తవ్యం మనకు గుర్తుంటే జరగాల్సిన పనులు అవే జరుగుతాయని నేటి యువత తెలుసుకోవలన్నారు.

## అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**వెల్గటూర్,జనవరి12(నినాదం న్యూస్):** మండల తెరాస పార్టీపై,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఎంపీపీ కునమల్ల లక్ష్మి,మండల తెరాస శ్రేణులు పేర్కొన్నారు.శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంలో మండల తెరాస పార్టీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్తంభం పల్లి ఎంపీటీసీ పొడేటి సతీష్ మాట్లాడుతూ.. వైస్ ఎంపీపీ పదవి ఇస్తానని ఆశ చూపి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికేలా చేశారని, చివరి నిముషంలో జరిగిన మోసాన్ని గ్రహించి మద్దతు ఉపసంహించు కున్నానని అన్నారు.

ఎలాంటి ప్రలోబాలకుగానీ, డబ్బులకుగానీ లొంగలేదని, డబ్బులు ఇచ్చారనడం అవాస్తవమని అన్నారు. అంబారీపేట ఎంపీటీసీ తనను పరుష పదజాలంతో దూషిం చారని,అది సబబు కాదని అన్నారు.తన ఎంపీపీ పదవి కాలం లో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ఎలాంటి అవకతవక లకు పాల్పడలేదని కునమళ్ళ లక్ష్మి పేర్కొంటూ.. అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని దుయ్య బట్టారు.హుందాగా ప్రవర్తించాలని,సంస్కార హీనంగా మాట్లా డడం ఆమోద యోగ్యం కాదన్నారు.కొందరు నాయకు లు స్థాయికి మించి మాజీ మంత్రిని విమర్శిస్తున్నారని,అవిశ్వాస తీర్మానం పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకునేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని,అనవసరపు విమర్శలు మాను కోవాలని మండల తెరాస నాయకులు మూగల సత్యం విమర్శించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు రాంచందర్ గౌడ్, గంద్ర నర్సింగరావు, జూపాక కుమార్, పొడెటి రవి, మనీష్, రాజయ్య, శివరాజం, తిరుపతి, నర్సయ్య, అశోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

- నగర కాంగ్రెస్ కార్యాలయంలో కేకు కట్‌చేసి వేడుకలు జరుపుకున్న శ్రేణులు



**కరీంనగర్, జనవరి 12 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.కేక్ కట్ చేసిన అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పలు రాష్ట్రాలకు ఇంఛార్జిగా,ఇందిరమ్మ వారసురాలిగా ఈ దేశ ప్రజల మన్ననలు చూరగొన్న ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి పదవిలో కూర్చోబెడుతారని వారికి ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్రొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్,తమ్మడి ఎజ్రా,మ్యాకల నర్సయ్య,పెద్దిగారి తిరుపతి,జ్యోతిరెడ్డి, మహమ్మద్ భారీ,బషీర్,మంది మహేష్, సలిమొద్దిన్,మాసుం భాయ్,వంగల విద్యా సాగర్,మామిడి సత్యనారాయణ రెడ్డి, షానవాజ్,నదీమ్, ముదిగొండ మనోహర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద

- దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే శక్తి యువత చేతుల్లోనే ఉంది
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** దేశ ఔనత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం అన్నారు. శుక్రవారం జమ్మికుంటలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సదానందం అనంతరం మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పి యువత మేల్కొండి మీరు లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని స్వామి వివేకానంద ఇచ్చిన సందేశం యువతకు అనుసరణీయం కావాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి పురస్కరించుకొని 1893వ సంవత్సరం సెప్టెంబర్ 11న చికాగోలో ప్రపంచ మతాల సమ్మేళనంలో ఆయన చేసిన ఉపన్యాసం ఇండియా గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని యువతరాన్ని ఉత్తేజపరిచి వారిలో స్ఫూర్తి నింపిన చైతన్యమూరి వివేకనంద అని అన్నారు. లేవండి మేల్కొనండి మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని ఆయన పిలుపు ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. యువత వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని భవిష్య త్తులో ముందుకు వెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తేలుకుంట్ల ప్రశాంత్ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహమ్మద్ షానవాజ్



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్ ):** కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బొమ్మకల్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ షానవాజ్ ను నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ జారీ చేసిన నియామక పత్రాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ షాన వాజ్ కి అందజేయడం జరిగింది.తనకు కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పదవి ఇవ్వడం పట్ల మహమ్మద్ షాన్వాజ్ రాష్ట్ర మంత్రివర్యులు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ కి ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రజలతో మమేకమై యువత సమస్యలను పరిష్కరించడం పట్ల నేను నా బాధ్యతను నిర్వర్తిస్తానని షానవాజ్ తెలియజేసినారు.

## శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో.. శ్రీరామ దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ



**జగిత్యాల, జనవరి 12(నినాదం న్యూస్):** అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయం ఆవరణలో శ్రీరామ సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలో జనవరి 22న శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణం పట్టాభిషేకం జరుగును ఈరోజు అనగా జనవరి 12న సాయంత్రం 4 గంటలకు శ్రీ వాసుదేవ సదనంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ, పట్టణ బ్రాహ్మణ సంఘం నాయకుల చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి జగిత్యాల శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు యాద రామకృష్ణ ,నిర్వాహక కార్యదర్శి జిట్టవేణి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు కార్యదర్శులు గాజోజు సంతోష్ కుమార్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, కళాశ్రీ గుండేటి రాజు, బ్రహ్మండభేరి నరేష్ రేపల్లె, హరికృష్ణ వీరబత్తిని అనిల్ కుమార్, ఎదురుగట్ల పరంధాం, బిట్టు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేసిన అధికారులు

- సమర్ధవంతంగా పూర్తి అయిన లబ్ధిదారుల వివరాలు
- ఇల్లందకుంట మండల దరఖాస్తుల 10849
- జమ్మికుంట మండల దరఖాస్తుల సంఖ్య11392
- మున్సిపల్ పరిధిలో దరఖాస్తులు 11616





**జమ్మికుంట, జనవరి12 (నినాదం న్యూస్):** తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల లబ్ధిదారుల డేటా ఎంట్రీ పూర్తయిందని జమ్మికుం ట ఎంపీ డీవో కల్పన జమ్మికుంట మున్సి పాలిటీ కమిషనర్ శ్రీనివాస్, ఇల్లంద కుంట ఎంపీడీవో శంక రయ్య తెలిపారు. వారు మాట్లా డుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 28నుంచి జనవరి 6వరకు స్వీకరించామని, తెలంగాణ సీఎస్ శాంతి కుమారి అధికారులకు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈనెల 17లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయగా జమ్మికుంట మండలం జమ్మికుంట మున్సిపాలిటీ ఇల్లందకుంట మండలంలోని లబ్ధిదారుల దరఖాస్తుల డాటా పూర్తిగా సమర్ధవంతంగా ఎంట్రీ చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తిగా మండల రెవెన్యూ అధికా రులు, మండల అభివృద్ధి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో డేటా ఎంట్రీ చేశామన్నారు. డేటా ఎంట్రీలో ఆధార్ నంబర్, తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకొని చేశామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఐదు ప్రత్యేక పథకాలకు దరఖాస్తులను స్వీకరించామని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ వికాసం పథకాలు ఉన్నాయని అన్నారు.



## స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్)** జమ్మికుంట ముసిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన బలబత్తున వీరస్వామి గత నెల 1వ తేదిన ఆనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో 1995-96బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు వీరస్వామి కుటుంబానికి రూ.63వేల నగదు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ ఆందజేశారు. తమ స్నేహితుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి

**47వ డివిజన్ బస్తీ బాలల పరిరక్షణ కమిటి ఎన్నిక**
**కార్పొరేటర్ మహమ్మద్ శర్ఫుద్దీన్**



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్ ):** బాల్య వివాహాల నిర్మూలన కోసం, బస్తీ పిల్లలపై జరిగే వేధింపుల నివారణ కోసం వారి హక్కులను కాపాడేందుకు బస్తీ బాలల పరిరక్షణ కమిటీ నిఘా ఏర్పాటు చేసి, ఇబ్బందులు ఎదుర్కొనే బాలలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని 47వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్ అన్నారు. శుక్రవారం శుక్రవారం నగరంలోని 47వ డివిజన్‌లో జిల్లా బాలల పరిరక్షణ అధికారిని పి శాంతా ఎల్‌సిపిఓటి రాజుల సమక్షంలో బస్తీ బాలల పరిరక్షణ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైంది అధ్యక్షుడిగా కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, కన్వీనర్ గా ఐసిడిఎస్ అరుణ, సభ్యులుగా ఎంకే బేగ్ హెల్త్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్ ,నర్సింగ్ సిబ్బంది, డివిజన్ కు చెందిన ఉస్మాన్, అక్రమ్, గౌస్, పలువురు మత పెద్దలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షర్ఫుద్దీన్ మాట్లాడుతూ బస్తీలో ఉన్న పిల్లలను బాల కార్మికులుగా మార్చేందుకు ఆస్కారం ఉందని పిల్లల అక్రమ రవాణా చేసే ముఠాలపై ఎప్పటికప్పుడు మెగా పెడతామని బాలల సమస్యలపై పరిష్కారం దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అందుకే బస్తీబాల హక్కులను పరిరక్షించడం కోసం నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నామని, ఇందులో స్థానిక మత పెద్దలను కలుపుకొని కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల, జనవరి 12(నినాదం న్యూస్):** అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడిబజార్‌లో అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ అనిల్ బాబు, డిఈ రాజేశ్వర్, నాయకులు బాలే శంకర్,వల్లేపు మొగిలి,తాంద్ర సుధీర్,గౌరీ శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,వేణు మాధవ్,పెండెం గంగాధర్,శేఖర్,యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి,కూతురు శేఖర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల జమ్మికుంటలో శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద. ఆయన బోధనలు ఎప్పుడు యువతకు స్ఫూర్తినిస్తాయని, ఆయన ప్రసంగాలు కూడా యువతలో చైతన్యం నింపేలా ఉంటాయని అందుకే జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటాము అని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని, తత్వచింతనను, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సామాజిక సేవలు విద్యా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ డి రాజశేఖర్, కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎల్ రవీందర్, డాక్టర్.ఈ.రవి, అధ్యాపకులు భీమ్ రావు , డాక్టర్ రామ్మోహన్‌రావు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సువర్ణ,ఆర్.ఈశ్వరయ్య, పి.శ్రీనివాస్, మమత, సుష్మ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆమె నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.అనంతరం కార్యాలయంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మండల ప్రెసిడెంట్ కొల్లూరి కిరణ్ మహిళా మండల అధ్యక్షురాలు లావణ్య పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత బిసిసెల్ మండల అధ్యక్షులు సంపత్ ఎస్సీ సెల్ మం డల అధ్యక్షులు విజేందర్ మహిళ నాయకురాలు లక్ష్మి, రాధా, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, బిక్షపతి, ఇంద్రసేనా రెడ్డి, కిరణ్ రెడ్డి ప్రవీణ్, నాగరాజు, కుమార్, వెంకట్ రెడ్డి, ఖలీల్, సదానందం, కుడికాల శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.
- జగిత్యాలలో ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు



**జగిత్యాల, జనవరి 12(నినాదం న్యూస్):** వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద మినీ స్టేడియంలో వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జిల్లా, రాష్ట్ర, దేశానికి అభివృద్ధి పథంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు, ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకుల కోరిక మేరకు వచ్చే యువజన దినోత్సవ వేడుకలలోపు స్వామి వివేకానంద మిని స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ దావా వసంత, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అనిల్,రాజేశ్వర్, పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్, పడాల కృష్ణ ప్రసాద్ అజయ్ బాబు, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సి ఎచ్ సుధాకర్, ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, ఎస్ కే ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణం, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రవి కుమార్, యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విక్రమ్ రెడ్డి, చోలేశ్వర్, విజయ్, విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం వచ్చి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న యువ కళాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు.జిల్లా యువజన శాఖ సిబ్బంది లోకే రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవని

### ఛీ ఛీ అనుకోకండి.. ఈ నాచు తింటే

## ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



కొన్ని చూడటానికి, తినడానికి చిరాకు తెప్పించినా.. వాటితో ఉండే బెనిఫిట్స్ మాత్రం లెక్కనేనన్ని ఉంటాయి. ఇలాంటివి వాటిని ఏమాత్రం ఆలోచించకుండా వారి డైట్‌లో చేర్చుకునే వారు చాలా మంది ఉన్నారు.మీరు ఎన్నో రకాల ఫుడ్స్ గురించి విని, చూసి, తినే ఉంటారు. కానీ ఇప్పుడు మనం చెప్పబోయే ఫుడ్ గురించి తెలిస్తే మాత్రం ఖచ్చితంగా షాక్ అవ్వక తప్పదు. ఎందుకంటే ఈ ఫుడ్‌ని నాచుతో తయారు చేస్తారు. దీని పేరు స్పైరులనా. ఇది సముద్రపు నీటిలో పెరిగే నాచు జాతికి చెందిన మొక్క. ప్రస్తుతం వీటికి చాలా డిమాండ్ ఉంది. మరి వీటి ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**స్పైరులినాలో పోషకాలు..**

కాపర్, ఐరన్, ఒమేగా 6, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, బీటా కెరోటిన్, ఫైకోసైనిన్, థయామిన్, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్, విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇది ప్రతి రోజూ ఒక స్పూన్ తింటే.. శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి.

**కొలెస్ట్రాల్ అదుపు అవుతుంది:**

శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో స్పైరులినా ముఖ్య పాత్ర వహిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతి రోజూ ఒక గ్రాము స్పైరులినా తీసుకుంటే.. మూడు నెలల తర్వాత చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ గణనీయంగా తగ్గుతుంది.

**రోగ నిరోధక శక్తి పెరుగుతుంది:**

తరచుగా స్పైరులినా తీసుకుంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే ఖనిజాలు.. తెల్ల రక్త కణాలు, ప్రతి రోధకాల ఉత్పత్తిని పెంచుతాయని పలు పరిశోధనలు నిరూపించాయి. ముఖ్యంగా వ్యాధుల బారిన పకుండా.. దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుంది.

**క్యాన్సర్ నిరోధక లక్షణాలు:**

స్పైరులినాలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో వివిధ రకాల క్యాన్సర్ కణితుల పరిమాణం తగ్గించడంలో స్పైరులినా మంచి ప్రభావం చూపించిందన్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్లు.. క్యాన్సర్‌కు కారణం అయ్యే మంటతో పోరాడుతాయి.

**కండరాలు బలంగా ఉంటాయి:**

కండరాల అలసటను తగ్గించడంలో స్పైరులీనా సహాయ పడుతుంది. మెరుగైన కండరాల బలం, ఓర్పును ఇవ్వడంలో మంచి ఫలితాలు ఇస్తుంది.



## ఈ డ్రింక్స్‌తో అందం రెట్టింపు

మహిళలు అందంగా కనిపించడం కోసం ఏవేవో ప్రయోగాలు చేస్తూ ఉంటారు. అందంగా కనిపించాలని తెగ ప్రయాస పడుతూంటారు. అలాగే మార్కెట్లో ఉండే ప్రోడెక్ట్స్ అన్నీ ఉపయోగిస్తూ ఉంటారు. అందంగా కనిపించాలని బ్యూటీ పార్లర్స్‌కి కూడా క్యూ కడుతూ ఉంటారు. డబ్బు ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. దీని వల్ల చర్మ సమస్యలు కూడా రెట్టింపు అవుతాయి. కానీ సరైన ఆహారం తీసుకుంటే కేవలం అందం మాత్రమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటారు. చర్మం కాంతి వంతంగా తయారవుతుంది. ఎన్ని పనులు ఉన్నా ప్రతి రోజూ కనీసం కొద్ది సమయం అయినా మీ అందం కోసం కేటాయించండి. మనం తినే ఆహారంతోనే మనం అందంగా కనిపించవచ్చు. ఈ జ్యూస్‌లు మీకు తప్పకుండ హెల్ప్ చేస్తాయి. అవేంటో ఓ లుక్ వేసేయండి.

**టమాటా -కీర దోశ జ్యూస్:**

టమాటా - కీర దోశ జ్యూస్ తాగితే చాలా మంచిది. కేవలం చర్మానికే కాకుండా.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగితే విటమిన్లు ఎ, సి వంటివి లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ జ్యూస్ ఉదయం తాగితేనే మంచిదని నిపుణులు అంటున్నారు. ఈ జ్యూస్ తాగితే చర్మం హైడ్రేట్ అవుతుంది. చలి కాలంలో తాగితే పొడి బారకుండా.. కాంతి వంతంగా కనిపిస్తుంది.

**ఆరెంజ్ లేదా బత్తాయి జ్యూస్:**

ఆరెంజ్ లేదా బత్తాయి జ్యూస్ చర్మానికి చాలా మంచి చేస్తుంది. అయితే ఆరెంజ్ జ్యూస్ ఉదయం కాకుండా సాయంత్రం తాగాలి. ఉదయం తాగితే గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి మెండుగా లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. ఆరెంజ్ జ్యూస్ తాగితే చర్మం కాంతి వంతంగా తయారవుతుంది. డల్ నెస్, పొడి బారడం వంటి సమస్యలు దూరం అవుతాయి. కేవలం చర్మ సమస్యలే కాకుండా జుట్టు, ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీంతో పలు రోగాలు దరి చేరకుండా ఉండొచ్చు.అంతే కాకుండా నీటిని



ఎక్కువగా తాగుతూ ఉండాలి. కాలం ఏదైనా సరే నీరు తాగడం చాలా ముఖ్యం. దీని వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. రక్త ప్రసరణ కూడా జరుగుతుంది. దీంతో చర్మంపై ఉండే డల్ నెస్ దూరమై కాంతి వంతంగా కనిపిస్తుంది. అదే విధంగా మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

## శీతా కాలంలో ఖర్జూరం తింటే కలిగే బెనిఫిట్స్ ఇవే!



శీతా కాలం వచ్చిందంటే అనేక రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆరోగ్య పరంగా, చర్మం, జుట్టు పరంగా కేర్ తీసుకోవాలి. లేదంటే మన శరీరాన్ని మనం చూసుకోవడానికి చిరాకుగా అనిపిస్తుంది. చలి కాలంలో తప్పకుండా కేర్ తీసుకోవాలి. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి అస్సలు తగ్గకూడదు. లేదంటే వ్యాధులు ఎటాక్ చేసేస్తాయి. శీతా కాలంలో శరీరానికి మరింత శక్తిని ఇచ్చే ఫుడ్స్‌లో ఖర్జూరాలు కూడా ఒకటి. ఖర్జూరాలు తీసుకుంటే తక్కువ సమయంలోనే ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయి. ఇవి చాలా రుచిగా కూడా ఉంటాయి. 100 గ్రాముల ఖర్జూరాల్లో 144 క్యాలరీల శక్తి ఉంటుంది. అన్ని పండ్లులాగే ఇవి కూడా కాలానుగుణంగా కాస్తాయి. కానీ వీటిని కోల్డ్ స్టోరేజెస్‌లో నిల్వ చేసి సంవత్సరం అంతా దొరికేలా అమ్ముతారు. మీరు చక్కెరకు బదులు స్వీట్ ఐటెమ్స్‌లో ఖర్జూరం పేస్ట్‌ని వాడుకోవచ్చు. దీని వల్ల ఆరోగ్యమే కాకుండా సైడ్ ఎఫెక్ట్స్ ఏమీ ఉండవు. జ్యూస్‌లు, పాలు, తీపి వంటకాల్లో ఈ ఖర్జూరాలను ఉపయోగించుకోవచ్చు. ఖర్జూరాలను నేరుగా తినడం ఇష్ట పడని వారు వీటిని.. వీటితో స్వీట్స్ కూడా తయారు చేసుకోవచ్చు. ఖర్జూరాలను తింటే రక్త హీనత సమస్య తగ్గుతుంది. ఐరన్ లోపం రాకుండా ఉంటుంది. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజన్ల వారీగా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం వంటివి రాకుండా ఉంటాయి. అదే విధంగా పలు దీర్ఘకాలిక వ్యాధులు కూడా రావని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఖర్జూరాలు తింటే చర్మానికి, జుట్టుకు కూడా మంచి పోషణ అందుతుంది. దీంతో చర్మం పొడి బారకుండా, జుట్టు రాలిపోకుండా ఉంటుంది. చలి కాలంలో డేట్స్ తింటే శరీరంలో వెచ్చగా ఉంటుంది. దీంతో చలి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

## జుట్టు ఒత్తుగా, పొడుగ్గా కావాలనుకునేవారు వీటిని తీసుకోండి!

అందమైన పొడవైన జుట్టు ఉండాలని అనుకోని వారుండరు. ముఖ్యంగా మహిళలకు జుట్టుతో చాలా ఎఫెక్షన్ ఉంటుంది. జుట్టు ఒత్తుగా, పొడుగ్గా ఉంటేనే మరింత అందంగా కనిపిస్తారు. పొడుగైన, ఒత్తైన జుట్టు కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాగే మార్కెట్లో లభించే పలు రకాల ప్రొడెక్ట్స్‌ని వడుతూ ఉంటారు. కానీ వీటితో చాలా రకాల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. కేవలం జుట్టే కాకుండా.. శరీరం కూడా ఆరోగ్యంగా ఉండాలంటే బాహ్య సంరక్షణ కాకుండా అంతర్గత పోషణ చాలా ముఖ్యం. జుట్టు పెరుగుదలలో, జుట్టు అందంగా, దృఢంగా కనిపించడంలో జింక్ ముఖ్య పాత్ర వహిస్తుంది. జింక్ తీసుకుంటే మంచి ఒత్తైన, పొడుగైన జుట్టు మీ సొంతం అవుతుంది. కనుక మీరు తీసుకునే ఆహారంలో జింక్ ఉండేలా చూసుకోండి. జింక్ ఎలాంటి ఆహార పదార్థాల్లో లభ్యమవుతుందో తెలుసుకుందాం.

**గుమ్మడి గింజలు:**

జింక్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్లో గుమ్మడి గింజలు కూడా ఒకటి. గుమ్మడి గింజల్లో అనేక రకాలైన పోషకాలు ఉంటాయి. వీటిల్లో జింక్ కూడా ఉంటుంది. గుమ్మడి గింజలు తీసుకుంటే.. జుట్టు ఒత్తుగా పెరగడంతో పాటు.. జీవ శక్తి కూడా మెరుగు పడుతుంది.

**ఆకు కూరలు:**




ఆకు కూరల్లో కూడా జింక్ మెండుగా ఉంటుంది. బచ్చలి కూర, ముదురు రంగు ఆకు కూరల్లో జింక్ ఎక్కువ శాతం ఉంటుంది. ఆకు కూరలు తీసుకోవడం వల్ల ఇతర ప్రయోజనాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇవి తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్యకరమైన, పొడవైన జుట్టు మీ సొంతం అవుతుంది.

**పెరుగు:**

పెరుగులో ప్రోబయోటిక్స్‌తో పాటు జింక్ కూడా ఉంటుంది. పెరుగు తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

## వచ్చేస్తున్నాయ్.. కొత్త ఎలక్ట్రిక్ కార్లు..

### లిస్ట్‌లో టాప్ బ్రాండ్లు.. ఓ లుక్కేయండి..




మన దేశంలో విద్యుత్ శ్రేణి వాహనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. 2023లో అత్యధికంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ అమ్మకాలు జరిగాయి. సంప్రదాయ ఐసీఈ ఇంజిన్ వాహనాలతో సమానంగా ఇవి కూడా అమ్ముడవుతున్నాయి. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులు కొత్త సంవత్సరంలో కొత్త మోడళ్లను తీసుకొచ్చేందుకు సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ కార్ల తయారీదారులు పలు కొత్త మోడళ్లను పరిచయం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఒకదాని కొకటి పోటాపోటీగా కార్లను లాంచ్ చేసేందుకు ముహూర్తాలు ఫిక్స్ చేసుకున్నారు. ఈ జాబితాలో టాటా, మహీంద్రా, బీవైడీ, మారుతి సుజుకీ వంటి టాప్ బ్రాండ్లు ఉన్నాయి. ఆ కార్ల వివరాలు ఇప్పుడు చూద్దాం..

**టాటా పంచ్ ఈవీ..**

వినియోగదారులు అత్యంత ఆసక్తి ఎదురుచూస్తున్న లాంచ్‌లలో ఒకటి టాటా పంచ్ ఈవీ. టాటా అల్ఫా ప్లాట్‌ఫారమ్‌పై నిర్మితమైన ఈ కాంపాక్ట్ ఎస్యూవీ మన దేశంలో అత్యంత బడ్జెట్-ఫ్రెండ్లీ ఎలక్ట్రిక్ ఎస్యూవీగా నిలువనుంది. ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికల్లో వస్తుందని భావిస్తున్నారు. లాంగ్-రేంజ్ వేరియంట్ ఒక్కో ఛార్జ్‌కు 315 కిమీల పరిధిని అందిస్తుంది.

**మారుతి సుజుకీ ఈవీఎక్స్..**

మారుతి సుజుకీ నుంచి తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేసేందుకు సమాయత్తమవుతోంది. మారుతి సుజుకీ ఈవీఎక్స్ పేరిట ఎలక్ట్రిక్ ఎస్యూవీని రంగంలోకి దించుతోంది. దీనిలో 60కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది సింగిల్ చార్జ్ పై దాదాపు 550కిలోమీటర్ల పరిధిని అందిస్తుందని చెబుతున్నారు. ఎంట్రీ-లెవల్ వేరియంట్ కోసం చిన్న బ్యాటరీ ఎంపిక కూడా ఉండే అవకాశం ఉంది.

**బీవైడీ ఎలక్ట్రిక్ సెడాన్..**

చైనాకు చెందిన ప్రసిద్ధ ఎలక్ట్రిక్ కార్ల తయారీదారు బీవైడీ మన దేశంలో ఓ కొత్త ఎలక్ట్రిక్ సెడాన్ ను లాంచ్ చేసేందుకు ప్రణాళిక చేసింది. ఇది ఈ-ప్లాట్ ఫారం 3.0పై ఆధారపడి ఉంటుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో వస్తుంది. ఒక్కసారి చార్జ్ చేస్తే 550 కిలోమీటర్లు, 700 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.

### రాబడికి నయా డెఫినిషన్ ఇదే..

## ఐదేళ్లల్లో నమ్మలేని రిటర్న్స్..!

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చాలా మంది స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ కంటే స్థిర ఆదాయ పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అయితే కొంచెం ప్రత్యేకంగా ఆలోచించే వ్యక్తులు మాత్రం స్టాక్స్‌వైపు మొగ్గుచూపుతున్నారు. ఇటీవల కాలంలో మల్టీబ్యాగర్ స్టాక్స్ మంచి రాబడినిస్తున్నాయి. ఇప్పుడు అలాంటి మల్టీ బ్యాగర్ స్టాక్స్ గురించి చూద్దాం. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం, వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024, లక్షద్వీప్ దీవుల కోసం భారతదేశానికి సంబంధించిన సరికొత్త ట్రావెల్ ఫాంటసీ వంటి చాలా ముఖ్యాంశాలను ఈ స్టాక్స్ ఆకర్షిస్తుంది. ఈ కౌంటర్ గత ఐదేళ్లలో 54,000 శాతం అద్భుతమైన రాబడిని అందించింది. జనవరి 2019లో జనవరి 2.40 నాటికి రూ. 2.40 స్థాయి నుంచి జనవరి 10, 2023న రూ. 1,300 మార్కును తాకింది. రూ. 10,000 పెట్టుబడి కంపెనీ రూ. 54 లక్షలకు పైగా లాభాలను ఆర్జించింది. ఈ స్టాక్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఆ స్టాక్ పేరు ప్రవేగ్. ఈ షేర్ ఒక్కటి రూ. 1,300 వద్ద ఆల్ టైమ్ హైని తాకింది. ఈ స్టాక్ గత సంవత్సరంలో 330 శాతం లాభపడింది. ఇప్పటివరకు 2024 సంవత్సరంలో 75 శాతం లాభపడింది. ఈ స్టాక్ మొత్తం మార్కెట్ క్యాప్ రూ. 3,000 మార్కుకు పరిమితమైంది. అహ్మదాబాద్‌కు చెందిన ప్రవేగ్ లిమిటెడ్ ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, టూరిజం %c% హాస్పిటాలిటీ, పబ్లికేషన్ వంటి విభిన్న వ్యాపార విభాగాల్లో బలమైన వ్యాపార సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ కంపెనీ అయోధ్య, రాన్ ఆఫ్ కచ్, వారణాసి, డామన్ అండ్ దయ్యూ, సర్దార్ సరోవా వంటి పలు ప్రదేశాలలో లగ్జరీ రిసార్ట్‌ల సేవలను అందిస్తుంది. డిసెంబర్ 2023లో స్కూబా డైవింగ్, డెస్టినేషన్ వంటి వాణిజ్య కార్యకలాపాలను అందిస్తుంది. అలాగే లక్షద్వీప్‌లోని అగట్టి ద్వీపంలో కనీసం 50 టెంట్‌ల అభివృద్ధి, ఆపరేషన్, నిర్వహణ కోసం వర్క్ ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రవేగ్ ప్రకటించింది. పెళ్లి, కార్పొరేట్ ఫంక్షన్లు, మరెన్నో సౌకర్యాలను ఈ కంపెనీ నిర్వహిస్తుంది. ఈ వర్క్ ఆర్డర్ మూడు సంవత్సరాల కాలానికి ఉంది. దానిని మరో రెండేళ్ల వరకు పొడిగించవచ్చు.

ఈ ఇటీవలి విస్తరణతో ప్రవేగ్ ఇప్పుడు అనేక రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 580 ఆపరేషనల్ రూమ్‌లకు సంబంధించిన గణనీయమైన పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. లగ్జరీని పర్యావరణ బాధ్యతతో కలపడం ద్వారా, అగట్టి ద్వీపానికి సంబంధించిన ప్రత్యేక సాంస్కృతిక, సహజ అంశాలను హైలైట్ చేయడం ద్వారా ప్రవేగ్ ఆతిథ్య పరిశ్రమలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. రూ. 9,500-12,500 సగటు గది ధరతో 55-60 శాతం ఆక్యుపెన్సీని అంచనా వేస్తున్నారు. ప్రవేగ్ వంటి స్టాకులు అన్ని పెట్టుబడిదారులకు మాత్రమే కాకుండా అధిక-రిస్క్ టాలరెన్స్ ఉన్న పెట్టుబడిదారులకు మంచి రాబడిని ఇస్తుంది. తమ పెట్టుబడులు ఈ కౌంటర్లపైనే ఆధారపడి ఉంటుంది. అలాంటి స్టాకులు లాటరీ టికెట్‌లా పనిచేస్తాయి. ప్రవేగ్ లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో కూడిన కార్యకలాపాలతో పాటు అధిక మార్జిన్‌లను కలిగి ఉంటాయి. ఇవి స్టాక్‌లో వేగవంతమైన కదలికకు మద్దతు ఇస్తాయి.



# మార్కెట్

### మధ్యంతర బడ్జెట్లో ఆరోగ్య రంగానికి

## పెద్దపీట? సీతమ్మ పద్దు ఎలా ఉండొచ్చు?

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తరుణంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చివరిసారిగా మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది. 2024-25కు సంబంధించిన ఈ మధ్యంతర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీనే పార్లమెంట్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ పై అందరిలోనూ ఆసక్తి కనబడుతోంది. ఏ మార్పులు ఉండనున్నాయి? ఎలాంటి కొత్త విషయాలు ఉంటాయి? పథకాలు యాడ్ అవుతాయా? పన్ను చెల్లింపుదారులకు ఏమైనా ఊరట లభించే అవకాశాలున్నాయా? వంటి అంశాలపై సర్వత్రా చర్చ సాగుతోంది. ముఖ్యంగా హెల్త్‌కేర్, ఇన్సూరెన్స్‌కి సంబంధించి అనేక అంచనాలు ఉన్నాయి. ఈ సెక్టార్ లో ఉన్న సవాళ్లు, అవకాశాల ఆధారంగా కొన్ని మార్పులైతే ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆయా రంగాల్లో తప్పనిసరిగా ఊరట కలిగించే అంశాలుండాలని కూడా నిపుణులు నొక్కి చెబుతున్నారు.

**ఈ సమస్యలపై దృష్టి పట్టాలి..**

మధ్యంతర బడ్జెట్-2024లో ఆరోగ్య సంరక్షణ వ్యయానికి సంబంధించిన సమగ్ర విధానానికి ప్రాధాన్యం ఇస్తే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడం, అవసరమైన మందులు ఇవ్వడం, సంరక్షణ వంటి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణపై మన దేశంలో ఎక్కువగా వ్యయం ఉంటుంది. తల్లులు, పిల్లలు, రోగనిరోధకత, ఇతర నివారణ చర్యలు, భారతీయ ఆరోగ్య వ్యవస్థలో ప్రధాన సమస్యలలో ఒకటి. వినియోగానికి తగినట్లు సమానమైన సరఫరా ఉండాలని కోరుతున్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాలపై దృష్టి సారించడం, ఔట్ పేషెంట్ కేర్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. అలాగే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వినూత్న వైద్య సాంకేతికతలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఇది ఆపరేషన్ల సమయంలో రోగుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని గుర్తు చేస్తున్నారు. అవసరమైన విధానాల కోసం బీమా క్లెయిమ్‌లను వేగవంతం చేస్తుందని చెబుతున్నారు. ఇది మొత్తంగా ఆరోగ్య సంరక్షణ డెలివరీ సామర్థ్యాన్ని పెంచుతుంది. మన దేశానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం మార్గం సుగమం చేయడానికి, బడ్జెట్ ఈ సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

## ఆ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టిన వారి పంట పండినట్లే.. మూడేళ్లలో షాకింగ్ రాబడి

ధనం మూలం ఇదం జగత్.. అంటే డబ్బు ఆధారంగానే సమాజంలో హోదా దక్కుతుందని అర్థం. అందువల్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందరూ పొదుపు వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే స్థిరమైన ఆదాయం కాకుండా కొంచెం రిస్క్ చేసి అయినా మంచి ఆదాయం పొందాలనేకునే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతున్నారు. ఇలా స్టాక్స్‌లో ఓ కంపెనీ ఏకంగా మూడేళ్లల్లో 535 శాతం రాబడినిచ్చింది. మూడు సంవత్సరాల క్రితం ఒక్కొక్కటి రూ. 1,083 ట్రేడింగ్ ధర నుంచి ప్రస్తుత ట్రేడింగ్ ధర ఒక్కొక్కటి రూ. 6,875కి ఆకాశాన్ని తాకాయి. అంటే ఈ కంపెనీ వారి వాటాదారులకు 535 శాతం భారీ రాబడిని అందించింది. ఈ మూడేళ్ల వ్యవధిలో సోలార్ ఇండస్ట్రీస్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెడితే రూ. 6.30 లక్షలకు చేరింది. ఈ వృద్ధి సోలార్ ఇండస్ట్రీస్‌ను ఈక్విటీ మార్కెట్లలో స్టాండ్ అవుట్ పెర్ఫార్మర్స్‌లో ఒకటిగా నిలిపింది. ఈ కాలంలో స్టాక్ నిలకడగా చెప్పుకోదగిన లాభాలను ప్రదర్శించింది. ఈ కంపెనీ 2021 క్యాలెండర్ సంవత్సరంలో ఇది 122 శాతం మల్టీ-బ్యాగర్ రాబడిని అందించింది. ఆ తర్వాతి సంవత్సరంలో 83 శాతం అందించింది. 2023 క్యాలెండర్ సంవత్సరంలో స్టాక్ 54 శాతం గణనీయమైన లాభాలను జోడించింది. కాబట్టి ఈ కంపెనీ గురించి వివరాలను తెలుసుకుందాం. సోలార్ ఇండస్ట్రీస్ పారిశ్రామిక పేలుడు పదార్థాలు,



ఉపకరణాల తయారీ, సరఫరా వ్యాపారంలో చేస్తుంటుంది. ఇది ప్రధానంగా మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిఫెన్స్ వంటి రంగాలకు సేవలు అందిస్తుంది. సంస్థ అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ కంపెనీ ఉత్పత్తులపై మంచి డిమాండ్ ఉండడంతో వివిధ దేశాలకు దాని ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. జనవరి 09న కంపెనీ రక్షణ వ్యాపారంలో రూ. 9.94 బిలియన్ల విలువైన ఎగుమతి ఆర్డర్‌లను పొందింది. మూడు సంవత్సరాల డెలివరీ వ్యవధితో అంతర్జాతీయ క్లయింట్‌కు రక్షణ ఆధారిత అప్లికేషన్ కోసం ఉత్పత్తుల సరఫరా చేయాల్సి ఉంటుంది. గత ఏడాది సెప్టెంబరులో అందుకున్న రు. 3 బిలియన్ల పినాకా ఎగుమతి ఆర్డర్ తర్వాత ఇటీవలి సంవత్సరాలలో ఇది రెండవ అతిపెద్ద రక్షణ ఎగుమతి ఆర్డర్ . ప్రస్తుత ఎగుమతి ఆర్డర్ విలువ రూ. 9.94 బిలియన్లు. అలాగే ?క్యూ2 ఎఫ్వై 24 నాటికి సాయిల్‌కు సంబంధించిన డిఫెన్స్ ఆర్డర్ బుక్ రూ. 10.5 బిలియన్లకు చేరుకుంటుందని మార్కెట్ నిపుణుల చెబుతున్నారు.

**రక్షణ పోర్ట్‌ఫోలియో విస్తరణ**

సోలార్ ఇండస్ట్రీస్ డిఫెన్స్ పోర్ట్‌ఫోలియోను దీర్ఘకాలిక వృద్ధికి, లాభదాయకతకు కీలకమైన డ్రైవర్‌గా విస్తరిస్తోంది. పారిశ్రామిక పేలుడు పదార్థాల పరిమాణంలో 15-20 శాతం పెరుగుదల, రక్షణ విక్రయాలను వ్యూహాత్మకంగా పెంచడం ద్వారా ఎఫ్‌వై23-26 ఈ ఈ బ్రోకరేజ్ 25 శాతమని అంచనా వేసింది. అలాగే ఈ కంపెనీ రక్షణ అమ్మకాలు ఎఫ్‌వై 23లో రూ. 4 బిలియన్ల నుంచి ఎఫ్‌వై 24ఈలో రూ. 7 బిలియన్లకు పెరుగుతాయని పలు సంస్థలు అంచనా వేస్తున్నాయి. అలాగే ఎఫ్‌వై 25, 26ఈ కంటే రక్షణ అమ్మకాలు 12 బిలియన్ల నుంచి 15.4 బిలియన్లకు చేరుకుంటాయని ఇదిపేర్కొంటున్నాయి. ఇది ఎఫ్‌వై 25 ఈ , ఎఫ్‌వై 26ఈలో వరుసగా 14.4 శాతం, 16.1 శాతం ఏకీకృత విక్రయాలను కలిగి ఉంటుంది. అదనంగా, రక్షణ అమ్మకాలు ఈబీటీడీఏకు మరింత పెద్ద వాటాను అందించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# యువత వివేకానంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- **వివేకనందుని జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**





**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్):** యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలియజేశారు. శుక్రవారం స్వామి వివేకానందుని 162 వ జయంతి సందర్భంగా మండలంలోని రేగడి మద్ది కుంట,సుల్తానాబాద్ పట్టణంలో మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేం ద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ యువతకు మార్గదర్శకుడు, దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడి నీ నేటి యువ త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువత కు స్ఫూర్తిదాయకుడు వివేకానందుని బోధనలు యువత ఆచరిస్తూ సన్మార్గంలో నడుచుకోవాలని అన్నారు.

వివేకానందుని బోధనలకు సంబంధించిన పుస్తకములను విద్యార్థినిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, సీని యర్ జర్నలిస్టు సామల హరికృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్‌లు శ్రీగిరి శ్రీనివాస్, గడ్డం మహిపాల్ రెడ్డి, శ్రీవాణి విద్యా సంస్థల అధినేత రేకులపల్లి శశాంక్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు, దున్నపో తుల రాజయ్య, చింతల రాజు, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లెపల్లి జానీ, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, శ్రీవాణి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవానంద ఆశ్రమంలో పతాకావిష్కరణ



**సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్):** కాగజ్‌నగర్‌లోని సర్ సిల్క్ లో గల సద్గురు దేవానంద ఆశ్రమంలో 24వ ఆరాధనో త్సవాల సందర్భంగా శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆధ్యాత్మిక కోణం కూడా చాలా అవసరమ న్నారు. యువతను ఆధ్యాత్మికత వైపు మళ్ళించి వ్యసనాలకు దూరంగా ఉంచే ప్రయత్నం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు, భక్తులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** మంచి ర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల బెల్లంపల్లిలో శ్రీస్వామి వివేకానంద జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి కోడిప్యాక విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణలు మాట్లాడుతు నేటి యువతరం ఆయ నను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు.ముఖ్యంగా ఆయన రచించిన సూక్తులు భవిష్యత్ తరాలకు తరగని భాండాగారాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు నల్మాసు సంతోష్,పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు పుల్లూరి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి బాల సంతోష్,బాల ప్రశాంత్, దయాకర్,తణుకు నందయ్య,పూర్వవిద్యార్థి పల్లెర్ల రామకృష్ణ, సుగుణాకర్, మంచి ర్యాల విభాగ్ అకాడమిక్ ఇంచార్జి పూదరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానాచార్యులు జుమ్మిడి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):**బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక షంషీర్ నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు శుక్రవారం అన్నదానం చేశారు.అన్నదాత శ్రావణ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు వంగ వైభవ్ శ్రీజ్ఞాపకార్థం ప్రతి శుక్రవారం ఈ అన్నదాన కార్యక్రమం ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఇలాంటి స్వచ్ఛంద కార్యక్ర మాలు మరిన్ని చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,కందుల సత్తయ్య,వెంకట్రాజం,సత్యనారాయణ, సంజీవ్ పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో

# వ్యక్తికి 3 ఏళ్లు జైలు

**సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్):** హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఆసిఫాబాద్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యువరాజ్ తీర్పు ఇచ్చారు. కోర్టు లైసానింగ్ అధికారి సాగర్ ఎస్ఐ, కాగాజ్ నగర్ సబ్ డివిజనల్ లైజనింగ్ ఆఫీసర్ బాలజీ ఏ.ఎస్.ఐ తెలిపిన వివరాల ప్రకారం...కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీస్ స్టేషన్ ( అప్పటి ఐ.ఓ డి.సాగర్ ప్రస్తుతం వాంకిడి ఎస్.ఐ ) పరిధిలో 2021 లో హత్య చేయడానికి ప్రయత్ని%శీ%చిన ఘటనలో తోగరం పరదేశి అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. పోలీసుల విచారణ అనంతరం సాక్ష్యాదారాలతో ఛార్జిషీట్ దాఖలు చేయడంతో కోర్టు కేసులో పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన సాక్షుల విచారణ అనంతరం కేసు పూర్వపరాలను పరిశీలించిన అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి యువరాజు నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, సెక్షన్ 307 ఐపీసీ, కింద రూ.మూడు వేల జరిమానా విధించడం జరిగింది అని బెజ్జూర్ ఎస్.ఐ విక్రమ్ తెలిపారు.

## బెల్లంపల్లి మున్సిపల్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి దక్కించాలని గత వారం రోజుల నుండి క్యాంపులో కౌన్సిలర్‌లతోపాటు ఉంటు అందరని సమన్వయ పరుస్తు అవిశ్వాస తీర్మానం వీగి పోయేలా చాక చక్యంగా చక్రం తిప్పి మున్సిపల్ పీఠాన్ని తిరిగి కాంగ్రెస్ కే దక్కించిన ఘనత చిప్ప మనోహర్ కే దక్కుతుందని ఆ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ విజయంపై మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతు అవిశ్వాసం అనే పేరుతో ఎన్నో కుట్రలు కుతంత్రాలు పన్నినా తన వెంటే ఉండి తన గెలుపుకు కృషి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,కాంగ్రెస్ పార్టీ నాయకులుచిప్ప మనోహర్,తోటి కౌన్సిలర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లోబెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.ఈ విజయంలో పాలుపంచుకున్న మాజీ కౌన్సిలర్పత్తిపాక రాజ్ కుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యులు నిజాం,నాయకులు కుంబాల రాజేష్,పిల్లి ఆనంద్ లకుకృతజ్ఞతలు తెలిపారు.ఆమే వెంట కౌన్సిలర్ లు బండి ప్రభాకర్,గుజ్జ రవి,బొడ్డు విజయ తిరుమల, రాములు నాయక్,కొమ్ముల సురేష్,మాటూరి మధు,నీలి కృష్ణ, సూరం సంగీత,పత్తి పాక రేణుక,కెమిశెట్టి సరిత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు, యువతకు అందుబాటులో ఉండి సేవలందిస్తా





- **క్రీడల ద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది**
- **క్రీడల ద్వారా దేహదారుఢ్యం పెంపొందుతుంది**
- **సుల్తానాబాద్ సిఐ కర్ర జగదీష్**

**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్):** క్రీడాకారులకు యువతకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని,క్రీడల ద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని సుల్తానాబాద్ సీఐ కర్ర జగ దీష్ స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూలపల్లి కాల్వ శ్రీరాంపూర్, ఓదెల నాలుగు పోలీస్ స్టేషన్లల క్రీడాకారులతో షటిల్ టోర్నమెంట్ నిర్వ హించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడ లపై మక్కువ పెంచుకోవాలని ప్రస్తుత తరుణంలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతు న్నారని అలాంటి వాటిని దూరంపెట్టి క్రీడల్లో రాణిస్తే వివిధ రంగాలలో ప్రాధాన్యత లభిస్తుందని యువత క్రీడలపై మక్కువ పెంచు కొని క్రీడల్లో రాణించాలని అన్నారు. తాను గతంలో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనేక క్రీడలు నిర్వహించాలని తాను సహజంగా క్రీడాకారునని క్రీడాకారులకు యువతకు ఎల్లప్పుడు అందు బాటులో ఉండి సేవలందిస్తానన్నారు. కార్యక్రమంలో సుల్తానా బాద్ ఎస్సైవినిత ,కాల్వశ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్, జూలపల్లి ఎస్సై వెంకట కృష్ణ ,పొత్కపల్లి ఎస్సై శ్రీధర్,మాజీసర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్ పోలీస్ సిబ్బంది క్రీడాకారులుపాల్గొన్నారు.

## సంక్రాంతి విశిష్టత తెలిపేందుకే ఈ వేడుకలు





- **ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్..**
- **సెయింట్ మేరీస్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు**



**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్):** విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టత తెలిపేందుకే ఈవేడుకలు నిర్వ హించామని సెయింట్ మేరీస్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ తుమ్మ జో సెఫ్ అశోక్ తెలియజేశారు.ఈమేరకుసంక్రాంతి సెలవుల సందర్భంగా ముందస్తు సంక్రాం తి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత తెలిపేందుకు ఈ వేడుకలు నిర్వహించామని, కులమ తాలకతీతంగా జరుపుకునే పండగే సంక్రాంతి పండగ అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు,తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీల్లో అందరూ చురుకుగా పాల్గొని ఒకరిని మించిన ఒకరు అనే చందంగా పోటీలు పడి ముగ్గులు వేశారు.విజేతలను నిర్ణ యించడంలో న్యాయ నిర్ణేతలకుచాలా క్లిష్టం గా మారింది,విజేతలుగా నిలిచిన వారికి బహు మతులు ప్రదానం చేశారు. విద్యార్థులు రకరకాల గాలిపటాలు ఎగుం వేసి ఆకాశంలో హరివిల్లుని తలపించేలా చేశారు. అనంతరం విద్యార్థినీ వి ద్యార్థు లు, అధ్యాపక బృదం కలిసి ముందుగా భోగిమంటలు వేసి నృత్యాలు చేశారు. చక్కెర పొంగలి,పరమాణ్ణం వండి ఒకరికి ఒకరు తినిపిం చుకుని ఆనం దోత్సాహాల నడుమ ముందస్తు సంక్రాంతి పండుగను అంబరాన్నంటే విధంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఫాదర్ అ శోక్ తోపాటు పాఠశాల సిబ్బంది, విద్యా ర్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## కాలం చెల్లిన ఎస్ డి ఎల్ యంత్రాలను తొలగించాలి



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** మందమర్రి ఏరియా కాసిపేట1,2గనులలో సింగరేణి అన్ని భూగర్భ గనులలో కాలం చెల్లిన ఎస్ డి ఎల్ యంత్రాలను నడపడానికి ఆపరేటర్లు తీవ్ర అవస్తలు పడుతున్నారని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ ఆధ్వర్యంలో మేనేజర్ ఎస్.కె అల్లావుద్దీన్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.కాలం చెల్లిన ఎస్ డి ఎల్ యంత్రాల ద్వారా ఉత్పత్తి రావడంలేదని,తరచు అవి రిపేర్ అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.యాజమాన్యం తక్షణమే కాలం చెల్లిన యంత్రాలను తొలగించి ఎస్‌డిఎల్ ఆపరేటర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఆయన కోరారు.కొత్త ఎస్‌డిఎల్ యంత్రాలు తేవకపోవడం వలన అండర్ గ్రౌండ్ గనులు నష్టాల్లో ఉన్నాయనడం బాధాకరమని వెంటనే నూతన ఎస్ డి ఎల్ యంత్రాలను తెప్పించి లక్ష్యాలను అధిగమించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నెల రోజులల్లో కొత్త యంత్రాలు రాకపోతే ఎఐటియూసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మీనుగు లక్ష్మీనారాయణ,రాజేందర్,ఐ సంపత్,ఆడెపు రవీందర్, రఘు,రాము,దామోదర్,అనిల్,కొండ కుమారస్వామి, సారయ్య, పరకాల తిరుపతి, శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి.. ముగ్గుల పోటీలు.

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాపు ఆర్ట్స్,బాపు అప్లికేషన్స్,శ్రీనివాసం ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈనెల 14న ఆదివారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాల ముందు ఉన్న గ్రౌండ్ లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ తెలిపారు.ఈ ముగ్గుల పోటీలు ఉదయం10గంటల నుండి ప్రారంభమవుతా యని 2విభాగాల్లో పోటీలు ఉంటాయని,వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.మొదటిది చుక్కల ముగ్గులు,రెండవది డిజైన్ ముగ్గులు ఉంటాయని,ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని తెలిపారు.ముగ్గుల పోటీల అనంతరం బహుమతుల ప్రధానం చేనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు శ్రీ అభినవ సంతోష్ కుమార్ 8500100108 వాట్సాప్ 8074771108 అనే నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత

**దైవజనులు ఎబినేజర్**



**మంథని జనవరి 12 (నినాదం న్యూస్):** క్రైస్తవులు ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని తిరుపతి నుండి వచ్చిన దైవజనులు ఎంఎస్ ఎబినేజర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన నూతన సంవత్సర ఆశీర్వాద కూడికలో ఆయన వాఖ్యపదేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మిక చింత కలిగి ఉంటే మానసిక ప్రశాంతతతో పాటు ఆత్మీయ అభివృద్ధి లభిస్తుందని, దేవుని దీవెనలు ఆశీర్వాదాలు మెండుగా లభిస్తాయని ఆయన క్రైస్తవులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, పెండ్రు ప్రసన్న కుమార్, అజ్మీరా దయారాజ్, మంథని మార్క్, కలువల సామ్యూల్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎం కె జోసెఫ్, మంథని ప్రసాద్, రామగిరి కుమార్, అందె రమేష్ లతోపాటు కరీంనగర్ నుండి వచ్చిన జాన్ తిమోతి నయికర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మంథని జనవరి 12 ( నినాదం న్యూస్):** మంథని పట్టణంలో సనాతన భార తీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శు క్రవారం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధుకర్ కొనియాడారు. యువతీ యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హోంగార్డ్ మృతి

**పోచం మృతి పట్ల జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఐపిఎస్ ప్రగాఢ సానుభూతి**





**సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డు అల్లూరి పోచం అనారోగ్యంతో శుక్రవారము ఉదయం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగృహం చింతమనేపల్లి మండలం బాబాసాగర్ లో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఐపిఎస్ హోం గార్డ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్ ఆదేశానుసారం... కాగజ్ నగర్ డి.ఎస్.పి కరుణాకర్, కాగజ్ నగర్ టౌన్ సిఐ బుద్దే స్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ హోమ్ గార్డ్స్ కిరణ్ కుమార్ లు పోచం కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద అంతక్రియల నిమిత్తం రూ 10,000 లను అందించారు. కౌటాల సిఐ సాదిక్ పాషా తన వ్యక్తిగతంగా 10,000 రూపాయలను అందించారు.కుటుంబ సభ్యులకి ఎటువంటి సహాయం కావాలన్నా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ హోం గార్డ్స్ కిరణ్ కుమార్ , కాగజ్ నగర్ టౌన్ సిఐ బుద్దే స్వామి, కౌటాల సిఐ సాదిక్ పాషా, చింతలమానేపల్లి ఎస్సైలు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

**డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే**



**సిర్పూర్, జనవరి 12(నినాదం న్యూస్):** స్వామి వివేకానంద యువ తకు ఆదర్శమ న్నారు. ఆయన ఆశయాలకు అనుగు ణంగా యువత ప్రవర్తనను మార్చు కొని, మంచి సమాజం నిర్మాణం కోసం కోసం కృషి చేయాలని సూచించారు. యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తును పదిలంగా మలుసుకోవాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు శుక్రవారం కాగజ్‌నగర్‌లోని సర్ సిల్క్‌లో రామకృష్ణ వివేకానంద సెంటర్‌లో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. రామకృష్ణ వివేకా నంద సెంటర్‌లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీ శైలం,పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, సుమీత్, మోహన్ నాయక్, కౌశిక్ బట్టాచార్య, సౌరభ్ ధాత్రక్, మహేష్ సింగ్, మహేష్ సర్కార్ పాల్గొన్నారు.

## జనవరి 18న జాబ్ మేళా

**నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి: జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు**

**పెద్దపల్లి, జనవరి 12: (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 18న గురువారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ వద్ద ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల పదవ తరగతి ఆ పైన మార్కెటింగ్ లో ఎం.బి. ఏ., హెచ్.ఆర్.మేనేజ్మెంట్, బి.ఎస్సీ అగ్రికల్చర్, డిగ్రీ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన యువతీ, యువకులు జాబ్ మేళా కి నేరుగా అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో రావాలని ఎంపికైన వారు హైదరాబాదులోని కృషి విజ్ఞాన ఫర్టిలైజర్స్ కంపెనీలో పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేయాల్సి ఉంటుందని, నెలకు వేతనం ఉద్యోగ స్థాయిని బట్టి ఇవ్వబడు తుందని, ఇతర వివరాలకు 8985336947, 9502642441 లలో సంప్రదించాలని తిరుపతిరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహ వేడుకలకు వివేక్‌ను ఆహ్వానించిన షర్మిల



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (నినాదం న్యూస్):** తన కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ ను ఆహ్వానించిన వైయస్ షర్మిల.శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వివేక్ ను ఆయన నివాసంలో కలిసి తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి ఆహ్వానించి వివాహ పత్రికను అందజేశారు.

సినిమా నినాదం

# అమ్మ సెంటిమెంట్‌తో త్రివిక్రమ్ టచ్

## గుంటూరు కారంలో ఇరగదీసిన మహేశ్ బాబు



సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కోసం ఎదురు చూస్తున్న మహేష్ అభిమానులకు 14 ఏళ్ల తరువాత 'గుంటూరు కారం' సినిమా రూపంలో అవకాశం వచ్చింది. వాళ్ళిద్దరి కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది, ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్ ఇతర తారాగణం. సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పండగకి విడుదలైన చిత్రాల్లో అత్యధిక బడ్జెట్ పెట్టిన సినిమా ఇదే. సినిమాపై ముందునుంచే భారీ అంచనాలు ఉండడంతో థియేటర్ల వద్ద అభిమానుల సందడి కనిపించింది.

వెంకటస్వామి (ప్రకాష్ రాజ్) ఒక రాజకీయనాకుడు, అతని కుమార్తె వసుంధర (రమ్యకృష్ణ) కూడా రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుంది. వసుంధరకి మొదట సత్యం (జయరాం) తో వివాహం అవుతుంది వాళ్ళకి పుట్టిన కుమారుడు రమణ (మహేష్ బాబు). కానీ వూర్లో గొడవలు రావటం అందులో ఆమె భర్త ఉండటంతో, భర్తని, కొడుకుని గుంటూరులో వదిలేసి హైదరాబాదులో వున్న తన తండ్రి దగ్గరికి వచ్చేస్తుంది వసుంధర. అక్కడే రెండో సారి నారాయణని (రావు రమేష్) పెళ్లిచేసుకుంటుంది. వాళ్ళకి రాజగోపాల్ (రాహుల్ రవీంద్రన్) అని కుమారుడు ఉంటాడు. వెంకటస్వామి తన నిజమైన వారసుడు రాజగోపాల్ అని చెప్పుకుంటూ అతన్ని కూడా ఎన్నికల్లో పోటీ చేయించడానికి సమాయత్తం అవుతూ ఉంటాడు. అయితే మొదటి వారసుడు రమణని హైదరాబాదు పిలిపించుకొని తనకి ఆస్తి అవసరం లేదు అని, వసుంధరకి తనకి సంబధం లేదని దస్తావేజు కాయితాల మీద సంతకం పెట్టమని చెపుతూ ఉంటాడు. వెంకటస్వామి వకీలు పాణి (మురళి శర్మ) రమణతో ఎలా అయినా సంతకం పెట్టిస్తాను అని చెప్పి తన కూతురు అమ్ములు (శ్రీలీల)ని గుంటూరు పంపిస్తాడు. అమ్ములు, బాలు (వెన్నెల కిషోర్) తో గుంటూరు వెళుతుంది, కానీ ఆమె రమణతో ప్రేమలో పడుతుంది. ఇంతకీ రమణ సంతకం పెట్టాడా? రమణకి, తల్లి వసుంధర అంటే ఎందుకు కోపం? వెంకటస్వామి తన రాజకీయ భవిష్యత్తు కోసం ఎటువంటి రాజకీయ ఎత్తులు వేసాడు? చివరికి ఏమైంది అనే విషయాల కలబోతే'గుంటూరు కారం' సినిమా.

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి మాటల మాంత్రికుడు అని పేరుంది. అందుకని అయన సినిమాలలో చిన్న చిన్న సరదా మాటలు రాస్తూ ప్రేక్షకులని కట్టి పడేస్తూ వుంటారు. అలాగే అతని మాటల్లో, చిన్న వెటకారం, చిలిపితనం, ప్రాస ఇవన్నీ ఉంటాయి, అందుకే అతని మాటలని ప్రేక్షకులు బాగా ఆనందిస్తూ వుంటారు. ఈ 'గుంటూరు కారం' సినిమాలో త్రివిక్రమ్ శ్రీనివాస్, కేవలం మహేష్ బాబుని అతని అభిమానులకు ఎలా కావాలో అలా చూపించాలని అనుకున్నాడు. అందుకే మహేష్ ని దృష్టిలో పెట్టుకొని మాటలు రాసాడు. తల్లి సెంటిమెంట్ నేపథ్యంగా ఎంచుకొని మహేష్ ని ఒక మాస్ అవతారంలో చూపించారు. సరదాగా సాగుతూ, మధ్యలో మహేష్ బాబు తో డాన్సులు, పోరాట సన్నివేశాలు చేయిస్తూ మొదటి సగం పూర్తి చేయిస్తాడు. ఇక రెండో సగంలో కథ గురించి ఒక్కొక్కటీ విప్పుకుంటూ వెళతాడు. జయరాం, మహేష్ బాబు తండ్రీ కొడుకులు, ఎందుకు గుంటూరులో వున్నారు, మహేష్ బాబు, తల్లి రమ్యకృష్ణను కలుద్దాం అని వస్తే ఆమె ఎప్పుడూ అతన్ని కలవదు. ఒకరంటే ఒకరికి పడనట్టు వున్నా, వాళ్ళిద్దరి మధ్య వుండే ఆ తల్లి కొడుకుల అనుబంధాన్ని, వాళ్ళ మధ్య వచ్చే భావోద్వేగ సన్నివేశాలని బాగా చూపించగలిగాడు త్రివిక్రమ్. రమ్యకృష్ణ మీద దాడులు జరుగుతాయి, అందరూ అది వేరేవాళ్లు చేయించారు అని అనుకుంటారు, చివరికి అది ఎవరు చేయించారు అనేది తెలిసాక అందరికీ ఒక షాక్ లా ఉంటుంది. ఈ సినిమాలో మహేష్ లో ఒక కొత్త అవతారం చూస్తారు. అతని డాన్సులు, డైలాగ్ డెలివరీ, గుంటూరు యాస, శ్రీలీలని టీజ్ చేసే విధానం, ఇలా అన్నీ కొత్తగా ఉంటాయి. అభిమానులను దృష్టిలో పెట్టుకొని చేసినవి ఇవన్నీ. స్క్రీన్ మీద పాటలన్నీ బాగుంటాయి. మహేష్ బాబు సినిమాలో ఈమధ్యకాలంలో మొదటిసారి బాగా డాన్సులు బాగా చేసాడు. సినిమా అంతా మహేష్ తన భుజాలమీద వేసుకున్నాడు. కామెడీ, భావోద్వేగాలు, డాన్సులు, పోరాట సన్నివేశాలు, ఒకటేంటి అన్నీ చాలా బాగా చేసి అంతా తానే అయ్యి సినిమాలో కనిపిస్తాడు. శ్రీలీల డాన్సులు అదరగొట్టింది. మీనాక్షి చౌదరి అతిధి పాత్రలో ఉన్నట్టు కనిపిస్తుంది. ప్రకాష్ రాజ్ కి చాలా కాలం తరువాత మళ్ళీ ఒక మంచి పాత్ర వచ్చింది, అతనికి ఇలాంటివి కొట్టిన పిండి, అందుకని చేసుకుపోయాడు. రమ్య కృష్ణ మహేష్ బాబు తల్లిగా చాలా బాగా చేసింది. వెన్నెల కిశోర్ ఈ సినిమాలో చాలా సేపు కనపడతాడు, అలాగే నవ్విస్తాడు కూడా. రావు రమేష్ అక్కడక్కడా కనపడినా, క్లైమాక్స్ లో మాత్రం ఒక్కసారిగా మెరుస్తాడు. బ్రహ్మాజీ పోలీసు ఇనస్పెక్టర్ గా బాగా చేశారు. ఈశ్వరి రావుకి ఈ సినిమాలో మంచి పాత్ర లభించింది, ఆమె హుందాగా నటించి మెప్పించింది. అజయ్, అజయ్ ఘోష్, రాహుల్ రవీంద్రన్ ఇంకా మిగతా అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.




# కల్కి విడుదల తేదీ ఖరారు

## మే9న విడుదలకు మూవీ మేకర్స్ ఖరారు

ప్రభాస్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ వచ్చేసింది. చాలా కాలంగా వాళ్లు ఎదురుచూస్తున్న కల్కి 2898 సినిమా విడుదలపై స్పష్టత వచ్చేసింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్టుగానే.. కల్కి సినిమా రిలీజ్ విషయంలో మెగాస్టార్ సెంటిమెంట్ ను వాడేశారు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై వచ్చి సూపర్ హిట్ అయినా జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా రిలీజైన మే 9న కల్కి ని కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్బంగా కొత్త పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ నెక్ట్స్ లెవల్లో ఉంది. ఆ లుక్ కల్కి సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ రిలీజ్ డేట్ ప్రమోషన్స్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించింది చిత్ర యూనిట్. ఇక సంక్రాంతి పండుగా సందర్బంగా కల్కి టీజర్‌ను కూడా విడుదల చేసి ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై కూడా అధికారిక ప్రకటన రానుంది. ఇక కల్కి 2898 సినిమా విషయనికి వస్తే.. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి బ్యానర్‌లో భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, దిశా పటాని నటిస్తుండగా.. లోకనాయకుడు కమల్ హాసన్ విలన్ రోల్ లో కనిపించనున్నారు.

# ప్రపంచవ్యాప్తంగా విడుదలైన కెప్టెన్ మిల్లర్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో అభిమానులకు ఊపిరాడకుండా చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కెప్టెన్ మిల్లర్.అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీ ప్రపంచవాప్తంగా 1600కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. కాగా కెప్టెన్ మిల్లర్ తెలుగు విడుదల తేదీపై ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. తాజాగా ఈ చిత్రం తెలుగులో ఎప్పుడు విడుదలవుతుందని తెలియజేస్తూ కొత్త డేట్‌ను ప్రకటించారు. కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో జనవరి 25న విడుదల కానున్నట్టు వెల్లడిరచారు. ఈ చిత్రాన్ని తెలుగులో సురేశ్ ప్రొడక్షన్స్, ఏసియన్ సినిమాస్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి. ధనుష్, శివరాజ్‌కుమార్, ప్రియాంక మోహన్ తమ యాక్టింగ్‌తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది.



# ఓటిటిలోకి వచ్చేసిన సర్కారు నౌకరి

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయమైన సినిమా 'సర్కారు నౌకరి' సినిమా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో పాజిటివ్ టాక్‌నే సొంతం చేసుకున్న ఈ సినిమా.. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రంగా ప్రశంసలు అందుకుంది. ఆకాష్ సరసన భావన హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా విడుదలైన 10 రోజులకే ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో జనవరి 12 నుండి ఈ సినిమా స్ట్రీమిగ్ అవుతోంది. సంక్రాంతికి పెద్ద సినిమాలు రిలీజ్ కావడం, థియేటర్లు అన్ని పెద్ద సినిమాలకే బుక్కయిపోవడంతో.. మేకర్స్ ఈ సినిమాని ఓటీటీలోకి వదిలేశారు. ఓటీటీలో కూడా ఈ సినిమా మంచి ఆదరణనే రాబట్టుకుంటున్నట్లుగా తెలుస్తోంది. 'సర్కారు నౌకరి' కథ విషయానికి వస్తే.. మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన గోపాల్ (ఆకాష్)కు గవర్నమెంట్ ఉద్యోగం వస్తుంది. తన చుట్టు పక్కల ఉండే గ్రామాల్లో నిరోధ్ వాడటం గురించి అవగాహన కల్పించి.. నిరోధ్‌లను ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చే జాబ్ అది. అయితే ఈ ఉద్యోగం తన భార్య సత్య (భావన)కి నచ్చదు. దీంతో తను కావాలో.. ఉద్యోగం కావాలో తేల్చుకోమని ఇల్లు వదిలి వెళ్ళిపోతుంది. వాళ్ల మధ్య గొడవకి కారణం, కండోమ్‌లు పంచుతున్న తన భర్తని ఆ ఊరి వాళ్లంతా హేళన చేయడం.. వాళ్లని అంటరానివాళ్లుగా చూస్తుండటంతో జాబ్ మానేయమని పోరు పెడుతుంటుంది. అయితే గోపాల్ మాత్రం జాబే కావాలనేంతగా తన భార్యను నిర్లక్ష్యం చేస్తాడు. అందుకు కారణం ఏమిటి? ఆకాశ్ గతం ఏమిటి? 90స్‌లో ఎయిడ్స్‌పై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉండేది? చివరికి గోపాల్ తన 'సర్కారు నౌకరి'తో ఎలాంటి పోరాటం చేశాడు? తద్వారా ఏం సాధించాడనేదే సినిమా కథ.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

## మల్కాజిగిరిలో పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి, జనవరి 12(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం లోని ప్రజా సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపానంద్, ఆర్ కె నగర్ ఇండోర్ స్టేడియం, విష్ణుపురి కాలనీ, ఎస్పీ నగర్, పలు కాలనీలలో శుక్రవారం పలు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కృపానంద్ తాగునీటి సమస్య, కమ్యూనిటీ హాల్, ఆర్ కె నగర్ లోని ఇండోర్ స్టేడియంలో సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ ప్రారంభోత్సవం, రైల్వే సమస్య, సిసి రోడ్లు, విష్ణుపురి కాలనీ లో రిటైనింగ్ వాల్, స్లాబ్స్, రోడ్లు, బాక్స్ డ్రైయిన్, నాలా నుండి పోల్స్ తొలగింపు లాంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే స్థానికులు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరసింగరావు, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సతీష్, బంటి, రవిందే, నవీన్, మూర్తి, ఉపేందర్, శ్రీధర్ గౌడ్, వసంత, స్థానిక కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోండి

## - ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్...



**కారేపల్లి, జనవరి 12 (నినాదం న్యూస్):** పట్టభద్రులంతా ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు. 2020 వరకు డిగ్రీ పూర్తిచేసిన వారు ధరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. గతంలో ఓటు వేసిన పట్టభద్రులు కూడా మరలా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు జతచేసి మండల తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటర్లు గా నమోదు చేసుకోవాలని సూచించారు..

# చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ధర్నా

## స్నేహ చికెన్ కంపెనీ యాజమాన్యానికి వ్యతిరేకంగా.. ధర్నాకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, జనవరి 12 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ చౌరస్తాలో శుక్రవారం స్నేహ చికెన్ షాప్ ఔట్లెట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంను నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి లు పాల్గొని వారికి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ షాప్స్ అసోసియేషన్ వారి నిబంధనలకు విరుద్ధంగా షాప్స్ ను ఏర్పాటు చేయటం వల్ల చిన్న చిన్న చికెన్ దుకాణాలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వారికి అన్యాయం చేసే విధంగా ఉండవద్దని, చిన్న దుకాణం దారుల కడుపు కొట్టవద్దని స్నేహ కంపెనీ యాజమాన్యానికి సూచించారు. అనంతరం చికెన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు జి రాజు మాట్లాడుతూ మల్కాజిగిరి లోని తమ దుకాణాలకు కోళ్లను సరఫరా చేసే స్నేహ కంపెనీ, పెద్దపెద్ద దుకాణాలు ఏర్పాటు చేసి తమ పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు తమ దుకాణాలకు కోళ్లు సప్లై చేసే స్నేహ కంపెనీ మళ్లీ వాళ్లే సొంతంగా చికెన్ షాపులు తెలిస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇకనైనా స్నేహ కంపెనీ నిర్ణయాన్ని వెనకకు తీసుకొని తమ దుకాణదారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కార్పొరేటర్ ఏకే మురుగేష్, సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రాము యాదవ్, మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ ఓనర్స్ సభ్యులు హిదాయత్, శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, కాసిం, విజయ్ కుమార్, అజయ్ గౌడ్, పాషా, కన్నా యాదవ్, నరేష్, కొండల్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సోయల్, యాదగిరి, పెద్ద ఎత్తున అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741